ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఆగస్టు 08, 2025 | సంపుటి - 20 | సంచిక 309 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు
# నోటిఫికేషన్ విడుదల

**నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహరణ**

**సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక**

న్యూఢిల్లీ : సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ ప్రక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ.



2

# బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి

**బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.**



కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సిఎం వినతి

మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్

బిసి బిల్లును బిజెపి, బిఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ

బిఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు

న్యూఢిల్లీ : రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే ఢిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. ఢిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. మిగతా 2లో

## రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం

**42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్**

**బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి**

**బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**

న్యూఢిల్లీ : బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు.



## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం

ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం

న్యూఢిల్లీ : భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని, ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్దంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు 2లో

## తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

షూటింగ్‌లకు అనుగుణంగా ఆకర్శించేలా చర్యలు

జయేశ్ రంజర్ అధ్యక్షతన ప్రత్యేక భేటీలో నిర్ణయం

హైదరాబాద్ : సినిమా షూటింగ్‌లకు తెలంగాణను అత్యంత స్నేహపూర్వక, తక్కువ పెట్టుబడులతో అత్యంత లాభదాయకమైన గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై అధికారుల స్థాయిలో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రోత్సహించడానికి నిర్ణయించారు. 2లో

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

చేనేత ఉపాధి మాత్రమే కాదు... వారసత్వ కళ

పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిచిన తుమ్మల



హైదరాబాద్ : చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. మిగతా 2లో

## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

**భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం**

**అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం**



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్ నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్ మిగతా 2లో

## కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

**హైదరాబాద్‌లో పనిచేయడం అదృష్టమని వ్యాఖ్య**



హైదరాబాద్ : హైదరాబాద్‌లో కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో యుఎస్ కాన్సుల్ జనరల్‌గా పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో గర్వకారణమన్నారు. 2లో

## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే

కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మిగతా 2లో

## బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు

మరోమారు ఇసి తీరుపై రాహుల్ విమర్శలు



2

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్




అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం


కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు

మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు

పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం

తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్ : రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. 2లో



## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు

అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తా

వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ

మంగళగిరిలో 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు

మంగళగిరి : భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు- చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలని, తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. మిగతా 2లో

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజ్ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

# తెలంగాణలో పర్యాటక రంగం అభివృద్ధి

ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభివృద్ధి, పర్యాటక , సంస్కృతిక, శాఖ, ముఖ్యమంత్రి కార్యాలయంలోని పరిశ్రమలు, పెట్టుబడుల సెల్ సిఇఒ జయేష్ రంజన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం జరిగింది.రాష్ట్రంలో పర్యాటక రంగాలను మరింత బలోపేతం చేయడంతో పాటు- ప్రోత్సహించడానికి నేడు స్టేక్ హోల్డర్ల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికల ద్వారా తెలంగాణను ప్రధాన పర్యాటక కేంద్రంగా మార్చడంపై దృష్టి సారించేందుకు గాను ఈ సమావేశం తాజ్‌కృష్ణలో నిర్వహించారు. మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్స్ లు, ఎగ్జిబిషన్‌లు ఈవెంట్ వేదికలు, ట్రావెల్, హాస్పిటాలిటీ-, ఏవియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగాల నుండి దాదాపు 40 మంది కీలక స్టేక్ హోల్డర్లు, పరిశ్రమ ల ప్రతినిధులు సమావేశమై రాష్ట్ర ర్యాటక ప్రొఫైల్ అభివృద్ధికి సమగ్ర రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. పరిశ్రమ స్టేక్తో హోల్డర్లతో పాటు-, ఈ సమావేశంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శ్రీమతి స్నేహజ , వల్లూరు క్రాంతి, సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకలు కూడా పాల్గొన్నారు. ఈ అంశంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఆగస్టు చివరి నాటికి లేదా ప్రపంచ పర్యాటక దినోత్సవం నాటికి ప్రకటించ జరుగుతుందని జయేష్ రంజన్ ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు గారితో కలిసి ఫిల్మ్ టూరిజం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ-మేనేజ్‌మెంట్ గచ్చిబౌలి కు సంబంధించి స్టేక్ హోల్డర్ల సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఫిల్మ్ స్టూడియోలు, సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్, ఫారెస్ట్, ఎండోమెంట్స్ ,హెరిటేజ్ తెలంగాణ వంటి ప్రభుత్వ విభాగాల నుండి దాదాపు ఇరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుండి మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఉత్తమ పాలసీలపై చర్చించారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు

నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ అన్నారు. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు- రుణాలు ఇచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం అన్నారు. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించాం. చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి.. అందుకే 50 ఏళ్లకే పింఛన్ తీసుకొచ్చాం అన్నారు. 50శాతం సబ్సిడీతో మర మగ్గాలకు రూ.80కోట్లు- ఖర్చు పెట్టాం. ఈ నెల నుంచే 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం. మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటు-చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటు-చేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఏర్పాటు-చేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు-, ఆర్థికసాయం అందజేయడం జరిగింది. యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటు-న్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు- డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటు-ంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం. నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు- విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. త్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటు-చేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పొరేషన్ ఏర్పాటు-చేస్తామని చెప్పడం జరిగింది.

# బిసి బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచండి

రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇచ్చిన తీర్పు చేసిందని, ఇచ్చిన చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు. ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, -టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయ పెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్ధమే. భారత్ కూడా సిద్ధమే అని మోదీ స్పష్టం చేశారు.

## బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

న్యూఢిల్లీ : ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.

## కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా అంతటా యుఎస్-ఇండియా భాగస్వా మ్యాన్ని బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. భారత్, అమెరికా మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపర్చడానికి తాను ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. హైదరాబాద్‌ను గొప్ప ప్రాంతంగా అభివర్ణించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ స్థానంలో లారా విలియమ్స్ వచ్చారు. ఆమె గతంలో యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్‌లో ఎంటర్‌ప్రైజ్ సర్వీసెస్‌కు డిప్యూటీ- చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా పనిచేశారు. వాషింగ్టన్‌లోని దౌత్యవేత్తలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాయబార కార్యాలయాలను అనుసంధానించే సమాచార సాంకేతిక వేదికల సూట్‌ను నిర్వహించారు. తన కెరీర్ మొత్తంలో సున్నితమైన డేటాను భద్రపరచడం, ప్రజా దౌత్యాన్ని విస్తృతం చేయడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటి విధులు చేపట్టారు. నికోసియా, అల్జీర్స్, రోమ్, మెక్సికో నగరాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలలో విధులు నిర్వర్తించారు. ఇన్ఫర్మేషన్ -టె-క్నాలజీ, సైబర్‌స్పేస్, డిజిటల్ పాలసీ బ్యూరో, సెంటర్ ఫర్ అనలిటిక్స్ వంటి పదవులతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలను నిర్వహించారు.

# రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం

రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు- రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కునేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# మనమూ తగ్గేదేలే అనాల్సిందే

మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రానిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు-చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎలాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా.. లేదా..అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అను భవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

### ఎన్‌డిఎ పక్షాల భేటీలో చర్చ
### నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు– ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు– పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు– ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ–డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు– కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ–చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహారణ గడువు విధించినట్లు– తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు–ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు– ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.



## రోడ్డు ప్రమాదంతో బయటపడ్డ కిడ్నాప్

### మహిళను బంధించి తీసుకెల్తుండగా రోడ్డు ప్రమాదం

హైదరాబాద్,ఆగస్ట్7 : రోడ్డు ప్రమాదం ఓ మహిళ కిడ్నాప్ కేసును బట్టబయలు చేసింది. ఆమెను అపహరించి కారులో తీసుకెళ్తుండగా మరో కారును ఢీకొట్టారు. కేసు వివరాలను శంషాబాద్ రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన కొండకల్ల పద్మజ, బుచ్చయ్య దంపతులు అదే ఊరికి చెందిన కమ్మెట విజయ్ గౌడ్ కు రూ.4 లక్షలు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇచ్చే సమయంలో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో విజయ్‌గౌడ్ ఆమెపై పగ పెంచుకున్నాడు. పద్మజ భర్త బుచ్చయ్య మానసికంగా అస్వస్థతకు గురయ్యాడు. అతను ఒక వారం నుంచి శంషాబాద్ మండలం మల్కారం గ్రామ పరిధిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 5 వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు ఆమె తన భర్తకు బట్టలు ఇవ్వడానికి అక్కడికి వెళ్ళింది. మధ్యాహ్నం 2 గంటలకు ఆమె ఆసుపత్రి నుండి బయటకు వచ్చి తన భర్తకు పండ్లు తీసుకు రావడానికి వెళ్ళగా ఆ సమయంలో కమ్మెట విజయ్ గౌడ్ వెంటనే వెంకటేష్,సాయితో కలిసి ఎర్టిగా కారులో ఆ ఆసుపత్రి గేటు– వద్దకు వచ్చి ఆమెను బలవంతంగా కారులోకి లాక్కెళ్లారు. విజయ్ గౌడ్ కారు నడుపుతున్నాడు. దారిలో ఆమె కారు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించగా వారంతా ఆమెపై దాడి చేశారు. చంపేస్తామని బెదిరించారు. కారులో ఉన్న వ్యక్తులు ఆమెను చేతులతో కొట్టి, తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించారు. ఆమె కారు నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్‌గూడ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద ముందు వైపు వస్తున్న మరో వాహనాన్ని ఢీ కొట్టింది. ఫలితంగా పద్మజ తలపై, శరీరంలోని ఇతర భాగాలపై గాయాలయ్యాయి. వెంటనే ఎయిర్ పోర్ట్ పోలీసు సిబ్బంది వారిని మెరుగైన చికిత్స కోసం శంషాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేయడానికి ఉద్దేశపూర్వకంగా ప్లాన్ చేసి వెంబడించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## శిబూసోరేన్ అంత్యక్రియల్లో రాహుల్, ఖర్గే

### అందుకే జంతర్‌మంతర్ ధర్నాకు రాలేదు
### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరుతూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజరైన అంశంపై చీట్‌చాట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరణ ఇచ్చారు. ఢిల్లీ ధర్నాకు ఇండియా కూటమి నేతలు వచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జార్ఖండ్ మాజీ సీఎం శిబుసోరేన్ అంత్యక్రియలకు వెళ్లారని అందుకే గైర్హాజరైనట్టు– తెలిపారు. ఇండియా కూటమిలో కీలక నేత చనిపోతే పోకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కి పుస్తకాలు రాసే అలవాటు ఉంటే. పదేళ్లలో ఎన్నో పుస్తకాలు రాసే వాళ్ళమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కేటీఆర్.. 20 నెలలకే పేర్లు రాసి పెడతా అంటున్నారని.. తాము పదేళ్లలో ఎంతో ఇబ్బంది పడ్డామన్నారు. వాళ్ళ లాగ తాము అరెస్టులు.. కేసులు పెట్టడం లేదన్నారు. నో పాలిటిక్స్... తనకు అభివృద్ధి ముఖ్యమన్నారు. నేషనల్ హైవే పనుల మీద ఢిల్లీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ఎలబిసి పనులు పూర్తి చేద్దాం అనుకుని పని మొదలుపెడితే... దిష్టి తగిలినట్టుంది.. కూలిందన్నారు. జగదీష్ రెడ్డి లాంటి వాళ్ళ పేర్లు నా ముందు తియ్యకండి. జగదీశ్ రెడ్డి లెవెల్‌కి నన్ను దిగజార్చకండని అసహనం వ్యక్తం చేశారు. సినిమా కార్మికుల సమస్యలపై స్పందిస్తూ.. రేపు సమావేశం నిర్వహిస్తుట్లు వెల్లడించారు. దిల్ రాజు వాళ్ళను రేపు రమ్మని చెప్పానని... . కార్మికుల సమస్యలపై చర్చ చేసి మాట్లాడతానన్నారు.

## గర్భవతిని హత్య చేసిన నేవీ అధికారి

### సమాచారం అందుకుని అరెస్ట్ చేసిన పోలీసులు

లక్నో,ఆగస్ట్7 : ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో దారుణం చోటు–చేసుకుంది. గర్భవతిగా ఉన్న భార్యను హత్య చేసిన ఆరోపణలతో ఓ మర్చంట్ నేవీ అధికారిని లక్నో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆగస్టు 5న గోమతినగర్ ఎక్స్టె–న్షన్‌లోని అపార్ట్‌మెంట్‌లో 31 ఏళ్ల నేవీ అధికారి అనురాగ్ సింగ్ భార్య అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. దీంతో సింగ్ పై అతని మామ లక్నో పోలీసులు ఫిర్యాదు చేశాడు. తన కూతురు మధును భర్త అనురాగ్ సింగ్ చిత్రహింసలు పెట్టి హత్య చేశాడని ఆమె తండ్రి ఫతే బహదూర్ సింగ్ ఆరోపించారు. పెళ్ళైన ఆరు నెలలకే వరకట్నం కోసం శారీరకంగా, మానసికంగా హింసించాడని.. అంతేకాదు, ఆమె తన గర్భాన్ని తొలగించాలని అనురాగ్ వేధించాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో అనురాగ్ పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆగస్టు 5న ఫతే బహదూర్ సింగ్ తన కుమార్తె హత్య గురించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. అపార్టుమెంట్ లోని తన గదిలో ఉరివేసుకుని వేలాడుతున్న మధు మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అనంతరం పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోద చేసి బాధితురాలి భర్తను అరెస్టు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

### పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం
### పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ– విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు– పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు–చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ– దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు– వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు–ంబసభ్యుల స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

## జలవియంలోనే ఉత్తరకాశీ

### జాడతెయికుండా పోయిన 50మంది
### ధారాలిలో హృదయవిదారక దృశ్యాలు

డెహ్రాడూన్,ఆగస్ట్7 : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జలవిలయంతో తల్లడిల్లుతోంది. ఈ ప్రాంతంలో వరుసగా గురువారం కూడా భారీ వర్షాలు , ఆకస్మిక వరదలతో 50 మందికి పైగా జాడ తెలియకుండా పోయారు. ఇప్పటివరకూ 70 మందిని అతికష్టం మీద కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు– సైన్యం అధికారులు తెలిపారు. పర్యావరణ , భౌగోళికపరంగా అత్యంత నాజూకుగా ఉన్న ఉత్తరకాశీలో మంగళవారం సంభవించిన విపత్తుతో ఇప్పటివరకూ కనీసం నలుగురు మృతి చెందినట్లు– నిర్థారించారు. జాడ తెలియకుండా పోయిన వారి పరిస్థితి ఏమిటనేది తెలియడం లేదు. ప్రస్తుత పరిస్థితి గురించి అధికార గణం కూడా సరైన నిర్ధారిత సమాధానం ఇవ్వడం లేదు. దీనితో గల్లంతు అయిన వారి కుటు–ంబాలలో తీవ్ర స్థాయి నైరాశ్యం అలుముకుంది. పలు ప్రాంతాలలో భయానక పరిస్థితి మధ్య చిక్కుపడ్డ దాదాపు 65 మందిని హెలికాప్టర్ ద్వారా సురక్షితమైన మాత్లీ టౌన్‌కు తరలించినట్లు– అధికారులు తెలిపారు. ఇక ఆకస్మిక వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన ఇక్కడి ధారాలి గ్రామంలో హృదయవిదారక పరిస్థితులు ఉన్నాయి. అక్కడ శిథిలాల కింద పలువురు చిక్కుపడి ఉండటం, చావు బతుకుల మధ్య కొట్టు–మిట్టాడం వంటి ఘటనలు జరిగాయి. దీనితో ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున అధునాతన రీతిలో ఉండే హెలికాప్టర్ తరలింపుల పరికరాలను పంపించారు. వీటి ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యత్నిస్తున్నారు. అయితే పలు స్థాయిల్లో విరుచుకుపడుతున్న ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇక్కడి దుర్ఘటన గురించి తెలియగానే కేవలం పావుగంటలోనే తమ బలగాలు ధారాలి గ్రామానికి చేరాయని సైనికాధికారులు తెలిపారు. డెహ్రాడూన్‌కు 422 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాత్లీ టౌన్ ముంపు ఇతరత్రా ముప్పునకు అతీతంగా ఉండటంతో బాధితులను అక్కడికి చేర్చే ప్రక్రియ సైన్యం ద్వారా యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేశారు. ఇప్పుడు గల్లంతయిన వ్యక్తుల జాబితాలో పలువురు పౌరులు , తొమ్మండుగురు జవాన్లు , ఓ సైనికాధికారి, ఇతరత్రా సైనిక సిబ్బంది ఉన్నట్లు– వెల్లడైంది. పలు ప్రాంతాలలో ఏ క్షణంలో మెరుపు వేగపు వరదలు వచ్చిపడుతాయో అనే భయాలు వేటాడుతున్నాయి. గాయపడ్డ వారిని ఎక్కువగా డెహ్రాడూన్‌కు ముందుగా తరలించి వెంటనే అక్కడి నుంచి రిషికేశ్‌లోని ఎయిమ్స్‌కు పంపిస్తున్నారు. పలు ప్రాంతాలలో రహదారుల వ్యవస్థ ఛిన్నాభిన్నం అయింది. గంగోత్రిలో దాదాపు 200 మంది వరకూ యాత్రికులు చిక్కుపడ్డారు. వారికి సైన్యం , ఇండో టిబెటియన్ బార్డర్ పోలీసు (ఐటిబిపి) నుంచి అవసరం అయిన ఆహారం, ఆశ్రయం , వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రాంతంలో లెఫ్టినెంట్ జనరల్ నవీన్ సచ్‌దేవ విలేకరుల సమావేశం ఏర్పాటు– చేసి పరిస్థితిని వివరించారు. తమ బలగాలు అహర్నిశలూ శ్రమించి బాధితులను కాపాడేందుకు యత్నిస్తున్నట్లు– తెలిపారు. ఈ ప్రయత్నాలలో తమ వారు పలు విధాలుగా కష్టాలకు గురైనా పౌరుల రక్షణకు ముందుకు సాగుతున్నట్లు– వివరించారు. పెద్ద ఎత్తున సహాయక చర్యలలో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, ఆర్మీ , ఐటిబిపి, స్థానిక పోలీసు బలగాలు పాల్గొంటు–న్నాయి.

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

### సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ

హైదరాబాద్,ఆగస్ట్7 : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ– భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ– చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ– చేసినట్లు– కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు–కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

## ట్రంప్ సుంకాల దెబ్బ

### ఏకంగా 3600 పెరిగిన పసిడి ధర

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని పేర్కొన్నారు.

## హైకోర్టులో కుప్పకూలిన మరో లాయర్

### గుండెపోటుతో హఠాన్మరం చెందినట్లు గుర్తింపు

హైదరాబాద్,ఆగస్ట్7 : హైకోర్టులో మరో లాయర్ ఒక్కసారిగా కుప్పకూలారు. కార్డియాక్ అరెస్ట్‌తో హైకోర్టు న్యాయవాది మృతి చెందారు. మృతుడిని ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పరస అనంత నాగేశ్వరరావు (45)గా గుర్తించారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం.. విధుల్లో భాగంగా నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లోని హైకోర్టుకు వెళ్లారు. కోర్టు ఆవరణలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చింది. గుండెపోటు–రావడంతో కోర్టు ప్రాంగణంలోని కుప్పకూలారు. తోటి లాయర్లు, సిబ్బంది హుటాహుటిన స్పందించారు. ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు– వైద్యులు నిర్ధారించారు. బాధితుడు ఒక్కసారిగా కుప్పకూలడం అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజీలో రికార్డు అయ్యింది. మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ ఘటన చోటు– చేసుకుంది. కాగా.. నాగేశ్వరరావుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఇదిలా ఉండగా.. గతంలో హైకోర్టులో వాదనలు వినిపిస్తూనే న్యాయవాది పసునూరు వేణుగోపాలరావు(66) గుండెపోటుతో కోర్టు హాలులోనే కుప్పకూలిపోయారు. భోజన విరామానికి ముందు 21వ కోర్టు హాలులో ఈ ఘటన జరిగింది. అక్కడే ఉన్న న్యాయవాదులు వెంటనే ఆయన్ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు– డాక్టర్లు చెప్పారు. వేణుగోపాలరావు మృతితో 21వ కోర్టు హాలుతోపాటు– ఇతర కోర్టుల్లోనూ న్యాయమూర్తులు అత్యవసర పిటిషన్‌లు మినహా ఇతర విచారణలను నిలిపివేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన వేణుగోపాలరావు వనస్థలిపురంలోని హిల్‌కాలనీలో నివాసం ఉండేవారు.

## వెల్డింగ్ షాపు పేలుడు దుర్ఘటన

### ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాఖపట్టణం,ఆగస్ట్7 : ఫిషింగ్ హార్బర్ సమీపంలోని వెల్డింగ్ షాపు పేలుడు ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు– అధికారులు ప్రకటించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. వెల్డింగ్ షాప్ ఓనర్ గణేష్‌తో సహా శ్రీను అనే మరో వ్యక్తి మృతి చెందినట్లు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఇద్దరు చనిపోయారు.. మరో నలుగురు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ నుంచి బాధిత కుటు–ంబాలకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్యాస్ బండ పేలుడు వల్లే ప్రమాదం సంభవించినట్లు– తెలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తీవ్ర గాయాలతో నలుగురు క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ వివరించారు. వారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని పేర్కొన్నారు. గాయాల శాతం అధికంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారని అన్నారు. క్షతగాత్రులను..చింతకాయల ముత్యాలు(27), ఎర్ర ఎల్లజి (45), టి.సన్యాసి (46), టి.సన్యాసి (46)లుగా గుర్తించినట్లు– కలెక్టర్ వెల్లడించారు. తాజాగా.. ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. నగర పోలీస్ కమిషనర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు హోం మంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## చేసిన పనుల బిల్లకు లంచం డిమాండ్

### ఎసిబి దాడితో దొరికిపోయిన ఇరిగేషన్ ఇంజనీర్

మహబూబ్‌నగర్,ఆగస్ట్7 : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏబీసీ అధికారులు వివిధ పనులకు లంచాలు అడుగుతూ పట్టుబడుతున్న అధికారులపై ఏసిబి అధికారులు వాళ్ల గుండెల్లో రైతులు పట్టాల మాదిరి బెంబేలెత్తిస్తున్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని జోగులాంబ వాగులో రూ.4 లక్షల రూపాయలు చేసిన పనులకు కాంట్రాక్టర్ నుంచి ఇరిగేషన్ డిఈ రూ.12 వేలు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ రూ.11 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. చేసిన పనులలో నష్టం వచ్చిందని కాంట్రాక్టర్ సంబంధిత డిఈ శ్రీకాంత్ నాయుడుకి వేడుకున్న ససేమిరా అనడంతో రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో చేసేదేమి లేక రూ.11 వేలకు ఒప్పందం చేసుకుని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం ఏసీబీ అధికారులు ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడుకి కాంట్రాక్టర్ రూ.11 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టు–కున్నారు.

# సంపాదకీయం

## స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# వైపరీత్యాల సుడిలో దేవభూమి



దేవభూమిగా పేరు పొందిన ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు వైపరీత్య వలయాలుగా మారడం శోచనీయం. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఆకస్మిక వరదల ప్రళయం జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు, క్లౌడ్ బరస్ట్‌ల విపత్తుతో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. ఉత్తరాఖండ్‌లో నాలుగు జాతీయ రహదారులతో సహా 617 రోడ్లు ధ్వంసమయ్యాయి. 130 మందికి పైగా ప్రజలను సహాయక బృందాలు రక్షించాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి. ధరాలీ గ్రామమే వరదలకు కొట్టుకుపోయింది. మరో గ్రామం సుకీ జలమయమైంది. హిమాచల్‌లో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కిన్నౌర్ జిల్లాలో భారీ వరదలు సంభవించడంతో కైలాస్ యాత్ర ట్రెక్కింగ్ మార్గంలో వందలాది మంది యాత్రికులు వరదల్లో చిక్కుకున్నారు. ఐటిబిపి సిబ్బంది స్పందించి 413 మంది యాత్రికులను కాపాడగలిగింది. ఈ విధంగా ఏటా ఈశాన్య భారతంలో జలప్రళయం సంభవించడం, కొండచరియలు విరిగిపడడం, గ్రామాలు నేలమట్టం కావడం తరచుగా జరుగుతోంది. పర్యాటక ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన ఈశాన్య భారతంలో టూరిజం అభివృద్ధి చెంది ఆదాయం బాగా వస్తున్నా పొంచి ఉన్న విపత్తుల నివారణ ప్రణాళికలపై ఆయా ప్రభుత్వాలు శ్రద్ధ చూపించడం లేదు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయే సరికి పాలనా యంత్రాంగాలు కళ్లు తెరిచి లబోదిబోమనడం తప్ప ఈ వైపరీత్యాలను ఎలా నివారించగలమో అన్న ప్రయత్నాలు సరిగ్గా జరగడం లేదు. 2013 లో కేదార్‌నాథ్ విషాద సంఘటన నుంచి దేశం సరైన గుణపాఠం నేర్చుకోవడం లేదనిపిస్తోంది. ఆనాడు వేలాది గ్రామాలు వరదల్లో దెబ్బతిన్నాయి. 5000 మంది గల్లంతయ్యారు. క్రమబద్ధం లేకుండా సాగే రియల్ ఎస్టేట్ నిర్మాణాలు విధ్వంసాన్ని మరింత తీవ్రం చేశాయి. 2021లో హిమనదీయ సరస్సు విస్ఫోటనంతో వరద ప్రళయం సంభవించి చమోలీ ప్రాంతాన్ని నాశనం చేసింది. అలాగే జోషిమఠ్ విధ్వంసం ప్రళయం సృష్టించింది. టూరిస్టులను ఆకర్షించడానికి నదీ తీర ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాల నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. ప్రకృతిపరంగా కొన్ని వైపరీత్యాలు జరుగుతుండగా, మానవ కల్పిత చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం. సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చి వేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. అరుణాచల్‌లోని భారీ డిబాంగ్ డ్యామ్ నిర్మాణం కోసం 2.7 లక్షల చెట్లను కూల్చివేశారు. డెహ్రాడూన్‌లో ప్రాజెక్టుల కోసం 11,000 చెట్లను కూల్చివేయడానికి ప్రభుత్వ వర్గాలు సిద్ధం కాగా, సుప్రీం కోర్టు అడ్డుచక్రం వేసింది. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు ఒక ప్రణాళిక లేకుండా సాగే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ అధ్యయనం పేర్కొంది. గత ఏడాది నైరుతి పవనాల ప్రభావంతో సిక్కిం, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాల్లో కుంభవృష్టి సంభవించి ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడ్డాయి. వేలాది మంది నిర్వాసితులయ్యారు. 34 మంది ప్రాణాలు కోల్పోయారు. అసోంలోని 19 జిల్లాల్లో మూడు లక్షల మంది వరకు వరద బాధితులయ్యారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల నివారణకు బడ్జెట్‌లో మూడోవంతు వెచ్చిస్తోంది. అయినా సరైన ప్రణాళికలు ఆచరణలోకి రావడం లేదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో నేల క్షీణించి కోతకు గురికావడం. జోషిమఠ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో విపరీత పరిణామాలు సంభవించడం చర్చనీయాంశం అవుతున్నాయి. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) ఈ కొండచరియల ప్రమాదాలపై 2020లో అధ్యయనం నిర్వహించింది. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు అకస్మాత్తుగా విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ తన నివేదికలో హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి ఉత్తరాఖండ్ 51 శాతం అనువైన ప్రాంతంగా వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతంగా ఈశాన్య ప్రాంతం రికార్డుకెక్కింది. ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి. కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది. కొండచరియలు విరిగిపడే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించడానికి, తగిన మౌలిక సౌకర్యాలు కల్పించడానికి 'నేషనల్ ల్యాండ్ స్లైడ్ ససెప్టిబిలిటీ మేపింగ్' ప్రక్రియను అమలు చేయవలసి ఉంటుందని జిఎస్ఐ సూచిస్తోంది.

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనూహ్య ఘటన

### కాంగ్రెస్ నేతలపై వాటర్ బాటిల్ విసిరిన కోవా లక్ష్మి

ఆసిఫాబాద్,ఆగస్ట్7 : బీఆర్ఎస్ పార్టీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయారు.. రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడ్డారు.. చేతికి ఏది దొరికితే వాటిని విసిరేశారు. టేబుల్ పై ఉన్న వాటర్ బాటిళ్లను కాంగ్రెస్ నేత శ్యామ్ నాయక్ పై విసిరేస్తూ రచ్చ చేశారు. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో గురువారం ఉదయం.. రేషన్ కార్డు పంపిణీ ప్రోగ్రాం నిర్వహించారు అధికారులు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోవా లక్ష్మి ప్రవర్తనతో అక్కడ ఉన్న అందరూ షాక్ అయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కొమరంభీం జిల్లా జన్కపూర్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహనం కోల్పోయి కాంగ్రెస్ నేతలు, ప్రజల మీద విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ పై వాటర్ బాటిల్స్ విసురుతూ రెచ్చిపోయారు కోవా లక్ష్మి. చేతికి ఏది దొరికితే అది విసురుతూ దాడి చేశారు ఎమ్మెల్యే. రేషన్ కార్డుల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వివాదం నెలకొంది.రేషన్ కార్డుల పంపిణీ గవర్నమెంట్ ప్రోగ్రాం అని.. ఇక్కడ రాజకీయాలు మాట్లాడొద్దని అన్నందుకు కాంగ్రెస్ నాయకులు, అధికారులపై విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే లక్ష్మి. రాజకీయాలు మాట్లాడదద్దని వారిస్తున్నా వినకుండా ఎందుకు మాట్లాడొద్దంటూ తిరిగి కాంగ్రెస్ నాయకులపై దాడికి దిగారు కోవా లక్ష్మి. ఎమ్మెల్యే తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రజలు.

## వైసిపి నేతలపై పోలీస్ కేసు

కడప,ఆగస్ట్7 : వైసీపీ నేతలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అధిక సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారని ఎంపీడీవోకు కొంతమంది ఫిర్యాదు చేశారు. పులివెందులలో నిన్న జరిగిన ఘర్షణకు సంబంధించి తెలుగుదేశం వైసీపీ శ్రేణులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి.


## దళిత యువకుడి కిడ్నాప్ చిత్రహింసలు

### భూమన అనుచరులుగా గుర్తించిన పోలీసులు

తిరుపతి,ఆగస్ట్7 : తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరులు రెచ్చిపోయారు. సెటిల్‌మెంట్లతో ప్రజలను భయపెడుతున్నారు. కార్ డెకార్స్‌కు సంబంధించిన దుకాణం తనకు ఇవ్వాలంటూ భూమన ప్రధాన అనుచరుడు చైతన్య యాదవ్.. ఓ వ్యక్తిపై దాడికి దిగిన ఘటన మరువక ముందే మరో దారుణం వెలుగులోకి వచ్చింది. బుధవారం రాత్రి.. తిరుపతి లోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే దళిత యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. గిరిజన యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు వీడియో తీశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు. తిరుపతిలో దాడికి పాల్పడిన వారిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న సూత్రధారులను కూడా వదిలేది లేదు. వైకాపా రాక్షస మనస్తత్వానికి ఈ దాడులే నిదర్శనం. దాడి చేసిన వారి పరామర్శకు పులివెందుల ఎమ్మెల్యే వెళ్తారా?' అని హోం మంత్రి అన్నారు. తిరుపతిలో గిరిజన యువకుడిపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుల దాడి ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. డ్రైవర్ పవన్ కుమార్‌పై దాడి వీడియో వైరల్‌గా మారడంతో లోతైన విచారణకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రంగంలోకి దిగిన పోలీసులు.. కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డి సమక్షంలో, వారి కార్యాలయంలోనే ఈ దాడి జరిగినట్లు భావిస్తున్నారు. బాధితుడు పవన్ తండ్రి నీలం జయరాజు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తిగా ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఘటనలో ఇద్దరు ముగ్గురు పాల్గొన్నారని అధికారులు నిర్ధారించినట్లు- తెలుస్తోంది. ఇప్పటికే జగ్గారెడ్డి అనే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, వీరిని మధ్యాహ్నం లోగా పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.దళిత డ్రైవర్‌పై దాడి చేసిన అనిల్ రెడ్డితో పాటు- దాడిలో అభియన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఇతరుల పాత్రపైనా కూడా అధికారులు విచారణ చేస్తున్నారు. హింసిస్తూ వీడియోలు తీయడమే కాకుండా వాటిని ఎవరెవరికి పంపారనే అంశంపైనా విచారణ జరుపుతున్నారు. పవన్ కుమార్‌ను ఏ కారణంతో దాడి చేశారు?దళిత యువకుడిని ఇంత పాశవికంగా హింసించడానికి గల కారణాలు ఏంటి అనే కోణంలోను దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తును పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు ఘటనలో కారకులైన అందరిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సత్యానిష్ఠే..ఏకైక మార్గం

'భావనమే' జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే .. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలావరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కార బలంతో నడుపగలిగింది సదా 'సత్యనిష్ఠ'. సత్యజీవనం.. విద్య. అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీవనం సత్యాసత్యాల 'మిశ్రమం'. 'సమానతా భావమయమైన' సరళ జీవనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందా నుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. 'ఆధిక్యతాభావమయమైన' సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణ నష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్ర యించి సాగుతాయి. మానవ 'జీవితాన్ని శాసించవలసిన సత్యాలు.



ఆధ్యాత్మికం

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**- మార్కండేయ స్వామికి పాలాభిషేకం**



**ధర్మారం, ఆగస్టు 7(ది క్రైమ్ న్యూస్):** జాతీయ చెనేత దినోత్సవం పురస్కరించుకొని ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పద్మశాలి కుల బాంధవుల అధ్వర్యంలో మార్కండేయ స్వామికి ఘనంగా పాదాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ధర్మారం మండలం మరియు ధర్మపురి నియోజకవర్గంలోని చెనేత కార్మికులు పద్మశాలీ కుల బంధువులు మార్కండేయ స్వామికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గాజెంగి కోమురయ్య, చిప్ప నర్సయ్య, కుంట తిరుపతి, సిరిపురం రాజేశం, మోర బుచ్చి రాములు, గాలి చంద్రయ్య, ధర్మారం పట్టణ పద్మశాలీ సంఘ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల శంకరయ్య, కుంట రాజు, డా.కామని. శ్రీనివాస్, సామల రాజయ్య, గుడిమల్లే సురేష్, ఎలిగేటి మహేందర్, దేవసాని సత్యనారాయణ, పులి విఠల్, తుమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అనురాగానికి ప్రతీక రక్షాబంధన్

**- పత్తిపాక పాఠశాలలో ముందస్తు వేడుకలు**



**ధర్మారం, ఆగస్టు 7 (ది క్రైమ్ న్యూస్ ):** అన్నా చెల్లెల మధ్య అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ వేడుకలు పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నూతి మల్లయ్య మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి చాలా గొప్పదని ప్రతీ పండుగకు ఒక విశిష్టత ఉంటుందని రక్షాభందన్ పండుగ అన్నా చెల్లెల మధ్య అనురాగానికి ప్రతీక రక్షాబంధన్ అనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి సంప్రదాయలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పండుగల ప్రాముఖ్యతను ముందు తరాలకు తెలియజేయాలని సూచించారు. రక్షాభందన్ సాక్షిగా ప్రతీ ఒక్కరూ మన భారతీయ సంప్రదాయలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, సిరిపురం సునిల్, చెక్కపెల్లి అరుణశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణా దినోత్సవానికై అధికారుల సమావేశం



**శంకరపట్నం, ఆగస్టు 7,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవానికై మండలస్థాయి అధికారులు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. పౌష్టికాహారలోపం, మానసికంగా, శారీరకంగా ఎదుగుదల లోపాలకు నులిపురుగుల ప్రభావం, నివారణకై మండలంలోని 1-19వయసు గల పిల్లలు, యువకులకు అల్బెండ్ జోల్ మాత్రలు వేయడానికి వీడియో ద్వారా అవగాహన కల్పించారు. ఈనెల11వ తేదిన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో నివారణ మాత్రలు ఇచ్చి తిరిగి 18వ తేదీ కూడా మాత్రలు ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేశామని మండల వైద్యాధికారి వైద్యులు శ్రావణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక, ఎంఆర్ఓ, ఎంపిడిఓ, ఎంపీఓ, ఎంఈఓ, సిడిపిఓ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఎంఎల్హెచ్పి వైద్యులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఓసీపీ.3 లో హెచ్ఈఎంఎం పోస్టులకు ఇంటర్వ్యూలు



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి రామగుండం రెండవ ఏరియా యాజమాన్యం, ఓసీపీ. 3 ప్రాజెక్టు బేస్ వర్క్ షాప్ లో, హెచ్ఈఎంఎం పోస్టుల కొరకు అర్హత కలిగిన 1వ క్యాటగిరి జనరల్ అసిస్టెంట్ కార్మికులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించింది. ప్రాజెక్టులో ఏర్పడిన 62 జనరల్ అసిస్టెంట్ హెచ్ఈఎంఎం ఖాళీల్లో భర్తీ చేసేందుకు గాను, ఉదయం చేపట్టిన ఇంటర్వ్యూలకు అర్హత కలిగిన వారు 16 మంది జనరల్ అసిస్టెంట్లు మాత్రమే హాజరయ్యారు. ఇక ఇంటర్వ్యూ కమిటీ సభ్యులు ఏరియా డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావ్, డీజీఎం (ఐఇ) మురళీకృష్ణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డివైఎస్ఇ (డ్రిల్ సెక్షన్) రామ కిషోర్, డివైపిఎం వంశీధర్, సంక్షేమాధికారి అజీజ్ ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారు.

# బాల సదనంలోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**◆ పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బాల సదనం పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలం చందంపల్లి బస్తి దావాఖానా, బాల సదనం, రంగంపల్లి లోని సఖి సెంటర్, ఓదెల మండలంలోని కొలునూరు పి.హెచ్.సి. ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, బస్తీ దావాఖానాలో ఔట్ పేషెంట్ సేవలు బాగా జరగాలని అన్నారు. డెంగ్యూ, మల్లేరియా ఇలాంటి వ్యాధి లక్షణాలు గలవారికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. బాల సదనంలోని పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలలకు వెళ్లేలా చూడాలని, పిల్లల విద్యా ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, చదువులో ముందు ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సఖి కేంద్రం ను ఆశ్రయించిన గృహహింస, ఫోక్సో కేసు, వివిధ సమస్యల్లో ఉన్న బాధితులను రెగ్యులర్ గా ఫాలో అప్ చేయాలని అన్నారు. పోలీసు అధికారులతో సహకరించుకుంటూ ప్రతి కేసు సత్వరంగా పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. అనంతరం ఓదెల మండలం కొలనూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి



రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, పి.హెచ్.సి లో పైకప్పు మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, పీ.హెచ్.సి. డాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వ కృషి

**◆ అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ బి.వేణు తెలిపారు.గురువారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో అదనపు కలెక్టర్ బి.వేణు పాల్గొన్నారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ మెయిన్ గేట్ నుంచి సమావేశం మందిరం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గ్రహీతలైన చేనేత కార్మికులకు, సీనియర్ నేతన్నల ను అదనపు కలెక్టర్ డి.వేణు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.వేణు మాట్లాడుతూ, చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో వాడే వివిధ యూనిఫామ్, స్కూల్ పిల్లల బట్టలు, మహిళా సంఘాలకు అందించే చీరలను చేనేత కార్మికుల వద్ద ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం చేనేత రంగం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో



గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, నేత కార్మికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య రహిత వాహనాల వినియోగం పై అందరూ దృష్టి సారించాలి

**◆ స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాలుష్య రహిత వాహనాల వినియోగంపై మనమంతా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యురాలుకు ఎలక్ట్రిక్ ఆటో పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్త్రీ నిధి ద్వారా సెర్ప్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన గంగభవాని గ్రామాఖ్య సంఘంలోని ధనలక్ష్మి స్వశక్తి సంఘ సభ్యురాలు ఏడెల్లి రజిత భర్త: తిరుపతికు 3 లక్షల రూపాయల రుణం మంజూరు చేసి ఎలక్ట్రికల్ ఆటో కొనుగోలు చేయించడం జరిగిందని అన్నారు. పర్యావరణానికి దొహద పడేలా కాలుష్య రహిత వాహనాలను ఇక ముందు అందరూ కొనుగోలు చేసేలా చూడాలని, అలాగే స్వశక్తి సంఘాల సభ్యులను మైక్రో ఫైనాన్స్ సంస్థ ల భారిన పడకుండా స్త్రీ నిధి రుణాలను ఎక్కువ మొత్తం లో వినియోగించుకోవాలని సూచించారు.స్త్రీ నిధి లో బకాయి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి 100% రికవరీ ఉండేలా చూడాలని సంస్థ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, స్త్రీ నిధి ప్రాంతీయ మేనేజర్ దుర్గాప్రసాద్, సెర్ప్, స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఉపయోగం లేని సుపరిండెంట్‌ని తొలగించి నూతన సూపరిండెంట్‌ని నియమించండి

**◆ ఎమ్మెల్యే అనుచరుల ప్రోత్సాహంతో అస్పత్రి సుపర్వైజర్ ఆగడాలు మితిమిరిపోతున్నాయి**

**◆ ఆస్పత్రిలో వివిధ విభాగాలలో పనిచేసే మహిళలను సూపర్ వైజర్ వేధిస్తే వైద్యాధికారులు, అధికార పార్టీనేతలు, ప్రధాన అధికార్లు, ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్నారా ◆ మహిళ అత్మహత్యయత్నానికి కారణమైన సూపర్ వైజర్ ని తొలగించి అస్పత్రిలో రాజకీయా జోక్యం లెకుండా చూడాలి: మద్దెల దినేష్**

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని ప్రభుత్వ జనరల్ అస్పత్రిలో ఓ కంట్రాక్ట్ సూపర్వైజర్ అదికార పార్టీ ఎమ్మెల్యే అనుచరుల ఆగడలతొ రోజ రోజుకు మితిమిరిపోతున్నయని, వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళలను వేధిస్తూ చివరకు ఒక మహిళ ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సూపర్వైజర్ పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం సిగ్గు చేటని ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుండీ వివాదాస్పదంగా ఉన్న ఆ సూపర్వైజర్ మహిళలను వేధిస్తూ రాక్షస ఆనందం పొందుతూ తనకు నచ్చని వారిని తొలగిస్తూ కొత్తవారిని అధికారులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై డబ్బులు దండుకోవడం అలవాటు అయిందనీ, నర్సింగ్ సిబ్బందిని, శానిటేషన్ సిబ్బందిని టార్గెట్ చేస్తు వారీ ఫోటోలు,వీడియోలు తిస్తూ బ్లాక్ మెయిలు చేస్తు వేధింపులకు పాల్పడిన సందర్భాలు ఉన్నపటికీ అస్పత్రి సుపరిండెంట్ స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ల దృష్టిలో ఉన్నపటికీ కూడ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇట్టి సూపర్వైజర్ ని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పొట్టకూటి కోసం కష్టపడి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న వారిని టార్గెట్ చేసి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి వారిని ఉద్యోగాల నుండి తొలగించడం సూపర్వైజర్ కి అల్వాటు గా మారిందన్నారు. ఇటీవల తొలగించిన నలుగురిని విధులలోకి తీసుకోవాలని ఆదేశాల రావడంతో ఆస్పత్రికి వచ్చిన మహిళతో అసభ్యకరంగా సూటిపోటి మాటలతో ఇబ్బందులు పెట్టిన సూపర్వైజర్ వేధింపులు తట్టుకోలేక ఆస్పత్రి భవనం పైకెక్కి ఆత్మహత్యాయత్నం పాల్పడిన మహిళను తొటీ కార్మికులు అడ్డుకోవడం జరిగిందని లెకుంటే జరగరాని నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్వైజర్ కు అండగా స్థానిక రామగుండం ఎమ్మెల్యే అనుచరుల అండదండలతో ఆస్పత్రి మొత్తం అధికార




పార్టీ కార్యాలయం లాగా వ్యవహరిస్తూ ఆడపిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న సూపర్వైజర్ ను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే, స్థానిక వైద్య అధికారులను, జిల్లా కలెక్టర్ లను దినేష్ డిమాండ్ చేశారు. ఆస్పత్రి నుంచి సూపర్వైజర్ ను తొలగించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రి లొని ఉపయోగం లేని సుపరిండెంట్ ను తొలగించి నూతన సుపరిండెంట్ ని నియమించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో రాజకీయ జోక్యం ఉండకుండా వైద్యాధికారులకు ప్రత్యేక చొరువ చూపాలని లెని యడల భవిష్యత్తులో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

## రాబోయే 6 నెలలో 1000 మంది యువతకు

# నాణ్యమైన ఉపాధి కల్పించేలా చర్యలు

- టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సులో గురించి విస్తృత ప్రచారం కల్పించాలి
- యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాబోయే 6 నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 6 నెలల కాలంలో మన పెద్దపల్లి జిల్లాలో 1000 మంది యువతకు నాణ్యమైన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశ్రమల శాఖ, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, వివిధ శాఖల పరిధిలో సమన్వయంతో వివిధ కార్యక్రమాలను అమలు చేసి ఉపాధి కల్పించాలని అన్నారు. యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు నేర్చుకున్న యువతకు 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. టాస్క్ కేంద్రం లో చేపట్టిన వివిధ కోర్సుల గురించి ప్రజలకు సమాచారం లేనందున, వీటిలో నమోదు చేసుకునే యువత స్పందన తక్కువగా ఉందని అన్నారు. టాస్క్ సెంటర్ లో అందించే వివిధ కోర్సులు, వాటి రిజిస్ట్రేషన్, ఉపాధి అవకాశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించి నాణ్యమైన ఉపాధి అవకాశాలు చూపించే వివిధ శిక్షణ సంస్థలకు సంపూర్ణ సహకారం కూడా పెద్దపల్లి జిల్లా యంత్రాంగం తరఫున అందిస్తామని, మన జిల్లా కు మాత్రమే పరిమితం కాకుండా హైదరాబాదులో ఉన్న శిక్షణ సంస్థలను కూడా పరిశీలించి అక్కడ మన జిల్లా యువతకు శిక్షణ ఇప్పించి ఉద్యోగ అవకాశాల కల్పన సాధ్యసాధ్యాల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ



శాఖ పరిధిలోని ఎరువులు, విత్తనాల షాపు ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట కల్పించాలని అన్నారు. డ్రోన్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సాగు ఉత్పత్తి పెంపు అవకాశాలు పరిశీలించాలని, దీనిలో యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై స్టడీ చేయాలని అన్నారు. న్యాక్ ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ద్వారా అందించే సినిమాటోగ్రఫీ, సౌండింగ్, వీడియో ఎడిటింగ్, డబ్బింగ్ వంటి వివిధ కోర్సులలో ఆసక్తిగల యువతకు శిక్షణ అందించి ఉపాధి కల్పించే అవకాశం పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఐఎన్టియూసి నిరసన ప్రదర్శనలు, విన్నపాలు

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియూసి) సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశాలమేరకు సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, రామగుండం.2,3 ఏరియాల పరిధిలోని ఓసీపీ.1,3 ప్రాజెక్టుల కార్మికులు గురువారం ప్రాజెక్టుల యాజమాన్యాలకు వినతి పత్రాలు అందించారు. ఉదయం ఓసీపీ.1 ప్రాజెక్టు లో యూనియన్ ఏరియా ఉపాధ్యాక్షులు కోట రవీందర్ రెడ్డి, కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ స్తానిక కార్యకర్తలతో కలిసి ముందుగా, స్తానిక కార్మికులకు నల్ల బ్యాడ్జిలు ధరింపజేసి, యాజమాన్యం అనుసరిస్తున్న నిర్లక్ష్యాల పట్ల నిరసన ప్రకటించారు. అనంతరం ప్రాజెక్టు మేనేజర్ పాపయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే ఓసీపీ.3 ప్రాజెక్టు లో యూనియన్ ఏరియా ఉపాధ్యాక్షులు బి.శంకర్ నాయక్ స్తానిక కార్యకర్తలతో కలిసి, ముందుగా స్తానిక కార్మికులకు నల్ల బ్యాడ్జిలు ధరింపజేసి నిరసన ప్రకటించారు. అనంతరం ప్రాజెక్టు మేనేజర్ భరత కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తదనంతరం నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు చాలా రోజులనుండి ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, ఐఎన్టియూసి ఎప్పటినుండో అనేక రూపాల్లో పోరాటాలు కొనసాగిస్తూ వస్తుందన్నారు. సమస్యలైన మెడికల్ అటెండెన్స్ రూల్స్ మార్చాలని, జులై 31న జరిగిన మెడికల్ బోర్డును రద్దుచేసి రీబోర్డు నిర్వహించి, అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్స్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలన్నారు. నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, అధికారుల్లాగా, కార్మికులకు కూడా పేర్క్ పై ఆదాయపు పన్ను మాఫీ చేయాలని, సింగరేణిలో తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏరియాలో క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున, వెంటనే నూతన క్వాటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, నూతన బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి, నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని కోరారు. ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టంను మార్చాలని, మైన్ యాక్సిడెంటుకు గురైన కార్మికుడిని ఏరియా ఆసుపత్రి నుండే నేరుగా కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్చేయాలని, 35% లాభాల వాటాను తక్షణమే ప్రకటించాలని, మారుపేర్ల సమస్యను వెంటనే తీర్చాలని, ఉద్యోగాలను కోల్పోయిన కార్మికులకు మరో అవకాశం ఇవ్వాలని, కార్మికులను మనోవేదనకు గురిచేస్తున్న విజిలెన్స్ కేసులను లోక్ అదాలత్ ఏర్పాటు చేసి, ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఇంకా తదితర సమస్యల





పరిష్కారానికి సానుకూలత చూపాలని నాయకులు మేనేజర్లకు అందించిన వినతి పత్రాలద్వారా, సంస్థ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇక వేరువేరుగా జరిగిన ఈ నిరసన కార్యక్రమాల్లో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి.అక్రమ్, నాయకులు జి. వెంకటస్వామి, ఐ.సంపత్ రెడ్డి, కొంగర రవీందర్, టి.సమ్మయ్య, కె.సారయ్య, ఎం.ప్రభాకర్ రెడ్డి, జె.చంద్రయ్య, టి.ప్రవీణ్ రెడ్డి, ఉదయకుమార్, ఎం.తిరుమలేష్, పి.రాజన్న, పి.సతీష్, కె. శ్రీనివాస్, బి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన ఆద్యాత్మిక మూలాలు గల సంప్రదాయం మనదే

- విదేశీయులు సైతం ఆచరిస్తున్న సంప్రదాయం
- ఏబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనమంతా ఈ దేశానికి, ధర్మానికి రక్ష అంటూ ఒకరికొకరం ఉన్నామనే భరోసాను కల్పించడమే రక్షాబంధన్ సందేశమని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ఉద్ఘాటించారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రపంచంలో ఎక్కడ చూసినా యుద్ధాలు, స్త్రీలపై అగత్యాలు జరుగుతున్నాయని, సోదరభావం లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అత్యంత ప్రాచీన మూలాలు కలిగి ఉండటంవల్లే విదేశీయులు సైతం మన ఆచార వ్యవహారాలను అవలంభిస్తున్నారని తెలిపారు. మహత్తర విలువలు గల మన సంస్కృతిని మరవరాదని, భావితరాలకు మన సంప్రదాయాలను అందించేలా ఆచరణ కొనసాగాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ఒకరితో మరొకరు రక్షలు కట్టారు. ఈ వేడుకల్లో నాయకులు అరవింద్, దినేష్, విగ్నేష్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.జి 1 ఏరియా ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆర్.జి 1 ఏరియా పరిది లోని ప్రభావిత (గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా రామగుండం ఏరియా 1 జీఎం డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు ఎసిఎంఓ డాక్టర్ అంబిక సూచనతో ప్రభావిత (గ్రామమైన సింగిరెడ్డి పల్లె లో ఉచిత మెడికల్ క్యాంప్ ను నిర్వహించటం జరుగుతుంది. సింగరేణిలోని అన్ని ఏరియాలలో ప్రభావిత (గ్రామాల ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత వైద్య శిభిరాలను లను నిర్వహించటం జరుగుతుంది. ప్రజల ఆరోగ్య విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత (గ్రామా ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. ఇందులో భాగంగా మెడికల్ క్యాంప్ లో సీజనల్ వ్యాధులు పరిక్షలు చేయటం జరిగింది. జ్వరం, జలుబు, బిపి, షుగర్, చర్మ వ్యాధులు, కంటి సమస్యలు తదితర పరిక్షలు చేసి తగిన మందులను ఇవ్వటం జరిగింది. వర్షాకాలం దృష్ట్యా ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు, సిజనల వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను వివరించారు. ఈ రోజు నిర్వహించిన మెడికల్ క్యాంప్ కు సుమారు 125 మంది హాజరు కావటం జరిగిందని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ, సినియర్ పిఓ హనుమంత రావు, డాక్టర్ ఉదయ్ కుమార్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సురేష్ కుటుంబానికి 50లక్షల నష్టపరిహారమివ్వాలి: నల్లగొండ తిరుపతి గౌడ్



**మానకొండూర్, ఆగస్టు 7,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈనెల2న రంగపేట వద్ద రాత్రి జరిగిన ప్రమాదంలో మద్దికుంటకు చెందిన కెక్కర్ల సురేష్ గౌడ్ మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, ప్రమాదానికి కారణమైన ఇసుక లారీపై, క్వారీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని వారం రోజుల్లో సురేష్ గౌడ్ కుటుంబానికి 50లక్షల నష్టపరిహారం చెల్లించాలని లేదంటే గౌడ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ఇసుక క్వారీని ముట్టడిస్తామని సంఘ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ మండలాధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ,నియోజకవర్గ ఇన్చార్జి గోపగాని నవీన్ గౌడ్,మండల నాయకులు తాల్లపెల్లి పర్శరాములుగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసీ అందజేత



**ముత్తారం.ఆగష్టు.07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పునగర్తి సరోజన అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల కొరకు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా వారికి 2.50.000 ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహాయకుడు గురువారం వారి కుటుంబ సభ్యులకు హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుని అందజేశాడు.ఎల్ఓసీ మంజూరుకు కృషి చేసిన మంత్రికి సరోజన, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సభ్యత్వ నమోదు



**ముత్తారం.ఆగష్టు.07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల పాఠశాలల్లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ మల్లయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల పిల్లలు ఒకే పాఠశాలలో చదివే విధంగా కామన్ స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని,పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను, పిఆర్సిలను ప్రకటించాలని అన్నారు.ఈ నమోదు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇ.లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి సి. హెచ్ రాజ్ కుమార్,జె. లక్ష్మణ్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## జిడికే 2, 2ఏ ఇంక్లైన్ గనినీ సందర్శించిన అర్జీ.1 జిఎం



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ జిడికే 2, 2ఏ సెక్షన్‌లోని భూగర్భగని సందర్శించటం జరిగింది. 2సీమ్‌లోని ఎస్ ఎస్ 13/2ను పరిశీలించారు.జీడికే 2ఏ సెక్షన్ జీవితకాలం పెంచే భద్రతా అవగాహన 1 సీమ్‌ను తిరిగి తెరవడం గురించి తన విలువైన సలహాలను కూడా ఇచ్చారు. విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. జిఎంతో పాటు డి రమేష్, ఏజెంట్, టి.శంకర్ భద్రతా అధికారి,ఎస్ హరీష్, ఇంజనీర్ ఉన్నారు.


## కేంద్ర నిధులతోనే ఇండ్లు.... అధికారులు తప్పుడు సమాచారమివ్వద్దు: సుగుర్తి జగదీశ్వర చారి



**తిమ్మాపూర్, ఆగస్టు 7,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం వచ్చునూరులో గురువారం బిజెపి నిర్వహించిన మండల కార్యశాలలో మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి మాట్లాడుతూ.....కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరౌతున్నా నిధుల మంజూరుపై లబ్ధిదారులకు సమాచారమివ్వకుండా అధికారులు కూడా గౌప్యత ప్రదర్శించడం నేరపూరిత చర్య క్రిందికే వస్తుందని దయచేసి తప్పుడు సమాచారం ఇవ్వొద్దని కోరారు.ఇండ్ల మంజూరులో నామ మాత్రంగా ఉత్తర్వుల కాగితాలిస్తుండగా క్షేత్ర స్థాయి అధికారులు చరవాణిలో మాత్రం పిఎంఏవై పథకానికి సంబందించిన ఆప్ లో వివరాలు నమోదు చేస్తున్న విషయం లబ్ధిదారులు గమనిస్తున్నారని త్వరలోనే వాటి విషయాన్ని బయటపెడుతామని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లిస్తామని అధికారంలోకి వచ్చి ఎంతో మందికి ఎగనామం పెట్టి కాంగ్రెస్ దొంగ ప్రచారం చేస్తుందని ఆరోపిస్తూ దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలని సుగుర్తి జగదీశ్వర చారి డిమాండ్ చేశారు.

# హుజరాబాద్ బస్టాండ్ ఆవరణలో పోలీసుల విస్తృత తనిఖీలు ..





**హుజురాబాద్ ఆగస్టు 7 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలో పోలీసులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు పట్టణ సీఐ కరుణాకర్ తెలిపారు. పట్టణంలోని అనుమానిత ప్రదేశాల్లో నార్కోటిక్స్ దాడులు జరిపారు. గంజాయి మత్తు పదార్థాలు రహస్యంగా నిల్వచేస్తున్నారన్న సమాచారంతో, రద్దీ ప్రదేశాల్లో నార్కోటిక్స్ టీం, డాగ్ స్క్వాడ్ తో కలిసి తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి, కొంతమందికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం ప్రధాన కూడళ్లలో నాకాబంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ సబ్ డివిజన్ అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రిని త్వరగా పూర్తి చేయాలి

- కేంద్ర ఆరోగ్య మంత్రితో భేటీ అయిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కార్మిక క్షేత్రమైన రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రిని త్వరగా పూర్తిచేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవియా గారిని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిలు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవియా గారిని కలిసి రాష్ట్రంలో ఉన్న రెండు ముఖ్య ఆరోగ్య మౌలిక వసతుల అంశాలను ప్రస్తావించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. వేలాదిమంది కార్మికులు ఆశ్రయించే ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నందున ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. హైదరాబాద్ ఉప్పల్ లోని ఈఎస్ఐ హాస్పిటల్‌ను ఆధునీకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మాండవియా విషయం ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకుంటామని తక్షణమే ఆ మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# టాస్క్ సెంటర్ ద్వారా 3నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు కల్పన

- ఆగస్టు నెలలో 7 మంది అభ్యర్థులకు టాస్క్ ద్వారా ఎం.ఎన్.సి లలో ఉపాధి
- రీజనల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగులు వినియోగించుకోవాలి
- టాస్క్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** టాస్క్ సెంటర్‌లో వివిధ కోర్సులు చేసిన అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల ప్యాకేజీతో టాస్క్ సెంటర్ ఉద్యోగాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని టాస్క్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి 3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 గురు విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరుకు పోవడం ఎ(లా )ట్లా?

- మైలేజీ ఇవ్వని మహిళా పథకాలు
- వికసించని యువ వికాసం
- పేరెత్తలేని పెన్షన్ పథకం
- కర్షకుల పథకాల్లో కటకట
- బీసీ రిజర్వేషన్ బొక్కా బోరా
- మరుగున పడ్డ ఫ్రీ బస్సు
- బోనస్ పైసలు గోవిందా
- ఇందిరమ్మ ఇండ్లలో ఇక్కట్లు
- తలలు పట్టుకుంటున్న తమ్ముళ్లు

## ● స్థానిక సంస్థల ఎన్నికలపై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం...

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** రెండు సంవత్సరాలుగా పల్లె పాలన పూర్తిగా పడకేసింది. స్పెషలాఫీసర్ల పాలనలో పస లేక పల్లె ప్రగతి మూలకు మంచం వేసి మూలుగుతున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మా పంట పండినట్టే అని ఎగిరి గంతేసిన తమ్ముళ్ల గ్రహచారం మంచిగ లేనట్టు ఉన్నది. అడుగడుగునా ఆపశకునాలే ఎదురై నెత్తిన పిడుగులు పడుతున్నాయి. పాపం వీళ్లకు అదృష్టం ఆవగింజంతం ఉంటే దరిద్రం తాటికాయ అంత ఉన్నట్టుంది. సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు జరపాల్సిందే అంటూ హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఆశలు రెండింతలై అప్పుడే ప్రచారం మొదలు పెట్టుకున్నారు.

వంద రోజుల్లో అమలు చేసి తీరుతాం అని ఇచ్చిన హామీలు రెండేళ్లయినా నెరవేరకపోవడంతో వీళ్లు గడపగడపకు అవమానాలు ఎదుర్కొంటున్నారు. బంగారానికి మహిళలకు విడదీయరాని బంధమే ఎమ్మెల్యే ఎలక్షన్లలో అనుకూలిస్తే... ఆ బంగారమే ఇప్పుడు స్థానిక ఎన్నికల్లో గుదిబండగా మారింది. రైతులకు అందిన సగం సగం రుణమాఫీ తలనొప్పిగా మారితే, రెండు లక్షలకు పైన మాఫీ కాని రైతులు ముఖం మీదనే వాయించేస్తున్నారు.

ఇక పెన్షన్ తీసుకునే వాళ్ళ వద్దకు వెళ్తే కెసిఆర్ పేరును గుర్తుచేస్తూ మీరు ఇచ్చింది ఏమిటి? అంటూ గుద్దినట్టు అడగడమే కాకుండా గత ప్రభుత్వాన్ని భుజానికి ఎత్తుకుంటున్నారు. ఇక




యువకులను మందలిద్దాం అనుకుంటే నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్లు ఏవి అంటూ సామాజిక మాధ్యమాల్లో వాళ్లే పోస్టులు పెట్టడంతో ఓటు అడగలేని పరిస్థితి నెలకొన్నది. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణాలు చేపట్టిన వాళ్ల సంగతి ఎలా ఉన్నా... గ్రామ కమిటీలు తీసుకున్న స్వార్థపూరిత నిర్ణయాలతో అర్హులకు ఇల్లు రాకపోవడం.. అనర్హులకు మంజూరై పనులు మొదలు పెట్టుకోవడంతో దరఖాస్తుదారుల్లో చాలామంది అసహనంతో రగిలిపోతున్నారు.

మహిళలకు ఫ్రీ బస్సు పథకం ప్రారంభమై చాలా రోజులు గడిచిపోవడంతో కొత్తది గొర్లమడుగు పాతది బర్లమడుగు అన్నట్టు దాదాపుగా అందరు దాన్ని మర్చిపోయారు. పైగా గ్రామాల్లో ఉన్న మహిళలు వ్యవసాయ పనుల మూలంగా ప్రయాణాలకు అంతగా ప్రాధాన్యం ఇవ్వరు. అందుకే ఫ్రీ బస్సు పథకం కూడా మైలేజ్ ఇచ్చే పరిస్థితిలో లేదు.

ఇక చెప్పుకోవడానికి వీళ్లకు మిగిలిందల్లా కేవలం రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ మాత్రమే. పేదోడి కడుపు నింపింది మా ప్రభుత్వమే అంటూ.... దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యాన్ని పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఘనత మాదే అంటూ చెప్పుకున్నా కూడా... ఆ సన్నబియ్యానికి కారకులైన అన్నదాతలు నేటికీ బోనస్ పైసలు రాక కారాలు మీరాలు నూరుతున్నారు. మా కష్టంతో పండించిన సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వకుండా సన్న బియ్యం పంపిణీ క్రెడిట్ మీకు ఎక్కడిది? అంటూ నిలదీస్తున్నారు.

సన్న బియ్యం పంపిణీలో దేశానికే ఆదర్శం అయితే.... పండించిన రైతుకు బోనస్ ఎగబెట్టడంలోనూ దేశానికే ఆదర్శం అంటూ కొందరు రైతులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేసి తీరుతం అని చెప్పి జంతర్ మంతర్ జగడాలు చేస్తున్న అధినాయకత్వాన్ని చూసి స్థానిక ఎన్నికలకు ఏం చెప్పుకుంటూ వెళ్లాలో అర్థం కాక తమ్ముళ్లు తలలు పట్టుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీకి గడ్డుకాలం రాబోతున్నదంటూ కొందరు సొంత పార్టీ నేతలే ది క్రైమ్ న్యూస్‌తో తమ గోడు వెల్లబోసుకున్నారు.

# విమానాశ్రయ నిర్మాణానికి తగిన అనుమతులు ఇవ్వాలి

## ● కేంద్ర పౌర విమానాయా శాఖ మంత్రి ఎర్రం రామ్మోహన్ నాయుడును కలిసి విజ్ఞప్తి చేసిన పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యే లు చింతకుంట విజయ రమణరావు, ఠాకూర్ మక్కాన్ సింగ్

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రామగుండంలోని అంతర్గం మండలంలో విమానాశ్రయ నిర్మాణానికి తగిన అనుమతులు ఇవ్వాలని గురువారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి ఎర్రం రామ్మోహన్ నాయుడు గారిని పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణ రావు, ఠాకూర్ మక్కా సింగ్ గార్లు కలిసి విజ్ఞప్తి చేసి ఈ మేరకు వారు కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. విమానాశ్రయం ఏర్పాటుకు ఇక్కడ ఎంతో అనువైన ప్రాంతంగా ఉంది. దాదాపు 500 ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయని, దీనికి సమీపంలో ఒక ప్రైవేట్ విమానాశ్రయం కూడా ఉన్నందున పౌర విమానాయా శాఖ విమానాశ్రయం ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా ఇది దోహదపడుతుందన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో ఎత్తుకు ఎదిగిందని, మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుగాంచిందని, అందువల్ల ఇక్కడ విమానాశ్రయం ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. రామగుండంలో సింగరేణి బొగ్గు గనులతో పాటు ఎన్టిపిసి, ఎరువుల కర్మాగారం వంటి ఎన్నో పరిశ్రమలు ఉండడంతో అధిక జనాభాతో పాటు ఉద్యోగులు, కార్మికులు, వివిధ వర్గాల వారి నివాసాల వల్ల వ్యాపార అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి చెందుతుందని లేఖలో పేర్కొన్నారు. ఇక్కడ విమానాశ్రయం ఏర్పడితే దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెరిగి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పెట్టుబడులకు అవకాశాలు పెరుగుతాయని, ఆర్థిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, విమాన ప్రయాణం వల్ల సమయభావం, దూరం తగ్గుతాయన్నారు. విమానాశ్రయం ఏర్పాటు వల్ల పరిశ్రమలకు మెరుగైన లాజిస్టిక్స్ మరియు చలన శీలతను కల్పిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో



రామగుండం నియోజకవర్గం ప్రాధాన్యతను, తద్వారా అవసరాలను గుర్తించి విమానాశ్రయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఎమ్మెల్యేలు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# రామగుండంలో బిజేపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పర్యటన

## ● వేద పండితుల మధ్య పూర్ణకుంభ స్వాగతం ● తట్ట, చమ్మస్ బహుకరించిన బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** జిల్లాల పర్యటనలో భాగంగా స్థానిక శ్రీమయు గ్రాండ్ హోటల్లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిజేపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ముఖ్య అతిధులుగా హాజరైనారు.. రాష్ట్ర అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా రామగుండం ప్రాంతానికి విచ్చేసిన అధ్యక్షుల కి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి పూర్ణకుంభ స్వాగతం పలికారు.. సింగరేణి కార్మికుల గుర్తుగా కందుల సంధ్యారాణి బీఎంఎస్ నాయకుల ఆధ్వర్యంలో తట్టాచెమ్మస్ ను బహూకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమ స్యలు తెలుసుకునేందుకు మరోసారి రామగుండం లో పర్యటిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. కుల వృత్తులను కాపాడేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, కుల వృత్తుల వారిగా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. కేంద్ర పథకాలకు అర్హులైన కుల వృత్తులు చేస్తున్న ప్రజలకు చేరేలా బీజేపీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కుల వృత్తులన్నీ వెనుకబడిన కులాలకు చెందినవేనని, బీసీలకు మేలు చేసేందుకు మోదీ సర్కారు పని చేస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల పంపిణీ పేరుతో రూ.కోట్లు దుర్వినియోగం అయిందని ఆరోపించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ సింగరేణిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.. సింగరేణి కార్మికుల సమస్యలతో పాటు సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కోల్బెల్టు ప్రాంతంలో ప్రత్యేకంగా పర్యటిస్తానన్నారు. అన్ని వర్గాలకు అండగా



ఉండే కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు. ప్రజల సమ స్యలను గుర్తించి పనిచేస్తున్న మోదీ ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయ న్నారు... ఈ సందర్భంగా పలు కుల సంఘాలు, పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, మాజీ ఎంపీ బొర్లకుంట వెంకటేష్, గోమాస శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు చందు పట్ల సునీల్ రెడ్డి, బల్మూరి వనిత, మేరుగు హన్మంతుగౌడ్, నల్ల మనోహర్ రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి, బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, క్యాతం వెంకట రమణ, గాండ్ల ధర్మపురి, తోట కుమారస్వామి, పిడుగు కృష్ణ మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ముస్కుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# సింగరేణి స్కూల్ బస్ లేమిపై "సీటూ" మండిపాటు





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సీబీఎస్ఈ సిలబస్ తో బోధన జరుగుతున్న స్తానిక సింగరేణి ఉన్నత పాఠశాలను, గురువారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఏరియా కమిటీ సందర్శించింది. పాఠశాలకు వచ్చిన కమిటి నాయకులు పాఠశాలలోనీ విద్యార్థుల వసతులపై ప్రశ్నించగా, పోషకుల నుండి వచ్చిన ఆరోపణలపై నాయకులు తీవ్రంగా స్పందిస్తూ.. పాఠశాల నిర్వహణ బాధ్యులు స్కూల్ బస్సు బిల్లులు చెల్లించక పోవడంతో, ఉన్న బస్సు నిలిపివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ పాఠశాలలో 960 మంది విద్యార్థులు ఉండగా అందులో 400 మంది విద్యార్థులకు మాత్రం తప్పనిసరి గా బస్సు సౌకర్యం కల్పించాల్సి ఉంది. పోతన కాలనీ, అల్లూరు మీదుగా ఒక ట్రిప్పు, కమాన్ పూర్ మీదుగా ఒక ట్రిప్పు, 8వ కాలనీ లోకల్లో ఒక ట్రిప్పు, ఓకే బస్సు మూడు ట్రిప్పులు తిరగాల్సి వస్తుందనీ, అంతేకాకుండా ఒక్క ట్రిప్పులో దాదాపుగా 130 మందికి పైగా విద్యార్థులు వస్తున్నారనీ నాయకులు తెలిపారు, ఇక ఈ బస్సుకు పాఠశాల యాజమాన్యం పది మాసాలనుండి బిల్లులు చెల్లించకపోవడం వల్ల, సదరు కాంట్రాక్టర్ బస్సు నిలిపివేశాడనీ, ఫలితంగా విద్యార్థుల పోషకులు వారివారి డ్యూటీ సమయాన్ని, పనులను వదిలేసి స్కూల్లో పిల్లలని దింపాల్సిన పరిస్థితి ఎదురవుతుందని నాయకులు ఆరోపించారు. మే నెల 21న యాజమాన్యం మూడు బస్సులకు టెండర్లు పిలవగా, టెండర్ల ప్రక్రియ జరుగుతున్న జాప్యం వల్ల పాఠశాలకు విద్యార్థుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా విద్యార్థుల బస్సు సౌకర్యంపై, పోషకులు పడుతున్న అవస్థలపై దృష్టి సాధించాలని యూనియన్ ఏరియా నాయకులు కె.ప్రవీణ్ కుమార్, నాయకులు ఎస్.వెంకన్న, సారంగం, భూమయ్య, వినయ్, రాంప్రసాద్, తిరుపతి, శ్రావణ్, వినయ్ రాజ్, రాకేష్, రమేష్ లు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులను, ఏరియా యాజమాన్యాన్ని కోరారు.

# దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక చేనేత వస్త్రాలు

◆ **బొంతల కళ్యాణ్ చంద్ర**



**తిమ్మాపూర్, ఆగస్టు 7,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, వచ్చునూర్ గ్రామాల్లో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించి మండల కార్యశాలను నిర్వహించారు. కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ.... దేశంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించేలా కార్మికులను గౌరవిస్తూ ప్రతి ఏటా ఆగస్టు7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపు కుంటుండగా చేనేత పరిశ్రమ బలోపేతానికి ఈరోజును కొనసాగించాలని సూచించారు. చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి చేనేత రంగ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో దేశ ఖ్యాతి,శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలకు తెలిస్తే, కాంగ్రెస్,ఇతర ప్రతిపక్షాలకు దేశ గొప్పతనం తెలియకపోవడం దౌర్భాగ్యమన్నారు. త్రివిధ దళాల శక్తి సామర్థ్యాలు, గొప్పతనాన్ని వివరిస్తూ, వాడ వాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా11, 12, 13తేదీల్లో నిర్వహించే తిరంగా అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. తిమ్మాపూర్, పచ్చునూరు గ్రామాల్లో చేనేత దినోత్సవం సందర్భంగా పలువురు చేనేత వృత్తిదారులను, కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి, మాజీ జడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి,మాజీ ఎంపీటీసి ఒడ్డె రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి,రాష్ట్ర నాయకులు పుప్పాల రఘు, జిల్లా ఈసి సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, తమ్మనవేణి రాజు యాదవ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్, వీణవంక అంజి, ఈగ వెంకటేశం, అందె శేఖర్, చేనేత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ లో బిజెపి నాయకుల పాదయాత్ర




**మానకొండూర్, ఆగస్టు 7,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని గ్రామాల్లో రహదారులను మరమ్మత్తు చేయాలని మండలకేంద్రంలోని తూర్పు దర్వాజా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ప్రజలతో కలిసి బిజెపి నాయకులు గురువారం పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగుభాస్కరాచారి, మండలాధ్యక్షుడు కంది రాజిరెడ్డి నాయకులు అప్పని తిరుపతి, అంబటి తిరుపతి రాజు, మియాపురం లక్ష్మణ చారి, సోన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్,అశ్విన్ తేజ, రమేష్ పటేల్,గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అక్రమ ఇసుక రవాణా చేసే వారి పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అన్నారు. పక్కా సమాచారంతో ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా కు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని, నిబంధనలకు లోబడి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుక రవాణా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కొత్త బెల్లం కంటే పాత బెల్లం వెయ్యిరెట్లు మంచిదట.. మీరూ తినండి ఎన్ని లాభాలో!

తాజా బెల్లం తినడం చాలా మందికి ఇష్టం. అయితే కొత్త బెల్లం కంటే పాత బెల్లం ఎక్కువ మేలు చేస్తుందని మీకు తెలుసా..? అవును.. ఆశ్చర్యంగా అనిపించినా ఇది పోషకాహార నిపుణులు చెబుతున్న మాట. నేటి నుంచి వంటగదిలో కొత్త బెల్లానికి బదులు పాత బెల్లాన్ని వాడటం ప్రారంభించండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 1 నుండి 2 సంవత్సరాల కాలంపాటు నిల్వ చేసిన బెల్లం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సుదీర్ఘ కాలంలో బెల్లంలోని యాంటీ ఆక్సిడెంట్, పోషక విలువలు పెరుగుతాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. కాబట్టి 1 నుంచి 2 సంవత్సరాలలోపు పాత బెల్లం తీసుకోవడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని మొలాసిస్‌ను వివిధ పోషకాలను అందిస్తుంది. పాత బెల్లం దుకాణాల్లో దొరుకుతుంది. కానీ దీని ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. బెల్లం అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్లు, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు బెల్లంలో పుష్కలంగా ఉంటాయి. బెల్లం మన జీర్ణక్రియను అనేక విధాలుగా మెరుగుపరుస్తుంది. బెల్లంలో అనేక రకాల ఎంజైమ్‌లు, ఫైబర్‌లు ఉంటాయి. ఇవి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడతాయి. బెల్లం ఎముకల ఆరోగ్యానికి కావల్సిన ముఖ్యమైన కాల్షియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది.

## స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!



నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హోం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.

## గోదావరి ఖని విద్యార్థికి సౌత్ ఇండియా ఓపెన్ కరాటేలో ఆరెంజ్ బెల్ట్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లాలో జరిగిన సౌత్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ - 2025 పోటీలను గత ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఉషోదయ హై సూకిల్ లో 4వ తరగతి చదువుతున్న యం.డి. రెహన్ ఆరెంజ్ బెల్ట్ (ఏమితె) స్పాటింగ్ విభాగంలో పోటీపడి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం గెలుపొందాడు. పతకం సాధించిన విద్యార్థికి ఉషోదయ హైస్కూల్" కరస్పాండెంట్ కొత్త శ్రీనివాస్ రెడ్డి , కోచ్ పసునూటి చందు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

## హుజురాబాద్‌లో కార్డన్ సెర్చ్..

### - భారీగా పత్రాలు లేని వాహనాలు..





**హుజురాబాద్ ఆగస్టు 7 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో హుజురాబాద్ టౌన్ ఏరియాలో గల మామిళ్ల వాడ లో " కమ్యూనిటీ కాంటాక్ట్ " అనే ప్రోగ్రాం ద్వారా ప్రజలతో పోలీస్ కాంటాక్ట్, భద్రత కలిగించే విషయంగా మామిండ్ల వాడలోని అనుమానితులను అనుమానిత ప్రదేశాలను చెక్ చేశారు . గంజాయి మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ వాటిపై అవగాహన కల్పించారు. ఇట్టి చెకింగ్ లో పోలీసు వారు 57 ద్విచక్ర వాహనాలను, 7 అటోలను, 8 ట్రాక్టర్లను , రెండు బులోరాలను ఒక కారును సీజ్ చేశారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిపి వెంకటరమణ ,ఏసిపి హుజురాబాద్ మాధవి, హుజరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, రూరల్ సిఐ జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్ సిఐ, సబ్ డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారాంపురంలో ఘనంగా వన మహోత్సవం



**గుండాల, ఆగస్టు 07 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు 500 కు పైగా మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు చెట్లను నాటలని తెలంగాణను ఆకు పచ్చని తెలంగాణా గా మార్చాలని అన్నారు. ఇ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ రామ్ సింగ్, ఎం ఎల్ హెచ్ పి నవనీత, ఆశ వర్కర్ కవిత లావణ్య,కారోబార్ గంజి వెంకటేశం. కాళీ యాదగిరి, పాలడుగు అంజయ్య, కాళీ మల్లయ్య, పాలడుగు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## టూబి టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీసీపీ



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** వార్షిక తనిఖీలో భాగంగా పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ గురువారం గోదావరిఖని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. సాయంత్రం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఆయనను, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు పూలమొక్కలు అందించి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం డీసీపీ, సీఐ నీ, సిబ్బందిని కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు, అలాగే సిసిటిఎన్ఎస్ రిసెప్షన్, రికార్డ్స్ చెక్ చేసి సిబ్బంది పనితీరు, సర్కిల్లో నమోదైన కేసుల వివరాలు తెలుసుకొని, వాటిని త్వరగా చాట్ సీట్ వేసి, సర్కిల్ పరిధిలో జరిగే నేరాలను అరికట్టి, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్, క్రైమ్ ఆగెనిస్ట్ ఉమెన్, హ్యూమన్ ట్రాఫికింగ్, లాంటి వాటిని నివారించాలని తగు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వార్షిక తనిఖీలో డిసిపి వెంట గోదావరిఖని ఏసిపి ఏం.రమేష్, స్టేషన్ 2వ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. లింగమూర్తి, కమాన్ పూర్ ఎస్ఐ కె.ప్రసాద్, స్తానిక ఎస్ఐ అహ్మదుల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# స్పోర్ట్స్

# ఆర్టీఐ-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు

భారత క్రికెట్ నియంత్రణ మండలికి భారీ ఊరట

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి భారీ ఊరట లభించింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు ఇచ్చింది. ఇటీవల బీసీసీఐని ప్రభుత్వ పరిధిలోకి తెస్తూ నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ఈ బిల్లు ప్రకారం దేశంలో గుర్తింపు పొందిన ఏ క్రీడా సంఘమైనా ప్రజలకు చెందినదేనని, తమ విధులు, అధికారాలు నిర్వహించే విషయంలో సమాచారా హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 పరిధిలోకి అది వస్తుందని అందులో పేర్కొంది. అయితే దీనిపై బీసీసీఐ అభ్యంతరం తెలిపింది. ఇతర క్రీడా సంఘాల తరహాలో తాము ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం తీసుకోవడం లేదని, బోర్డు ఆర్టీఐ పరిధిలోకి తీసుకురావద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసింది. చివరకు బోర్డు ఆశించిన ప్రకారం వారికి ఊరట కలిగించేలా ప్రభుత్వం కొత్త బిల్లులో సవరణను జోడించింది. సవరించిన బిల్లు ప్రకారం ప్రభుత్వం నుంచి నిధులు, సాయం పొందే క్రీడా సంఘాలు మాత్రమే ఆర్టీఐ పరిధిలోకి వచ్చేలా మార్పులు చేసింది. తాజా సవరణతో ఆర్టీఐ ద్వారా బీసీసీఐని ప్రశ్నించే అధికారం సామన్య ప్రజలకు లేకుండా పోయింది. 'తాజా స్పోర్ట్స్ బిల్లులో బీసీసీఐ అంశం ఒక సమస్యగా కనిపించింది. ఆర్థిక సహకారం తీసుకోవడం లేదనే కారణం చూపించి ఈ బిల్లు ఆమోదం పొందకుండా పార్లమెంట్‌లో అడ్డుకునే అవకాశం ఉండేది. లేదా ఇదే కారణంతో బీసీసీఐ కోర్టుకెక్కేది కూడా. అందుకే సవరణ చేయాల్సి వచ్చింది.'అని కేంద్ర క్రీడా శాఖ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఆర్టీఐ నుంచి మినహాయింపు లభించినా.. కొన్ని ఇతర నిబంధనలు బీసీసీఐని ప్రభుత్వం ప్రశ్నించేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది చట్టంగా




మారితే బీసీసీఐ కూడా వెంటనే జాతీయ క్రీడా సమాఖ్యగా కొత్త రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. 2028 నుంచి క్రికెట్ కూడా ఒలింపిక్ క్రీడగా మారనుండటం దీనికి ఒక కారణం.కొత్త బిల్లు ప్రకారం నిధులు పొందకపోయినా.. వ్యవస్థ నడిచేందుకు ఇతర రూపాల్లో సహాయ సహకారాలు తీసుకుంటుంది కాబట్టి జవాబుదారీతనం ఉండాల్సిందే. బీసీసీఐ నేషనల్ స్పోర్ట్స్ ట్రెబ్యునల్ పరిధిలోకి రావడం వల్ల వివాదాలు ఏర్పడితే ఎన్ఎస్‌టీ పరిష్కరిస్తుంది. ట్రెబ్యునల్ తీర్పులను సుప్రీం కోర్టులో మాత్రమే సవాల్ చేయాల్సి ఉంటుంది.

## అంకిత్ కుమార్ తుఫాను బ్యాటింగ్‌తో విధ్వంసం

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 ప్రారంభమైంది. దీంతో కొంతమంది ఐపీఎల్ స్టార్లు ఈ లీగ్‌లో తమ సత్తా చాటుతున్నారు. ప్రస్తుతం లీగ్‌లో 7వ మ్యాచ్ గత రాత్రి జరిగింది. ఇందులో వెస్ట్ ఢిల్లీ బ్యాటర్ అంకిత్ కుమార్ సౌత్ ఢిల్లీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ తరపున ఆడే అంకిత్ కుమార్ తన విధ్వంసక బ్యాటింగ్‌తో మ్యాచ్ ఉత్కంఠను తారా స్థాయికి చేర్చాడు. సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్‌తో జరిగిన మ్యాచ్‌లో, అంకిత్ 46 బంతుల్లో 96 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చాడు. తన తుఫాన్ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 7 సిక్సర్లు బాదేశాడు. అంకిత్ విధ్వంసక బ్యాటింగ్ ఫలితంగా వెస్ట్ ఢిల్లీ జట్టు 15.4 ఓవర్లలో 186 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. అంకిత్ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించడమే కాదు.. ఐపీఎల్ ఫేమ్ దిగ్వేష్ రతితో మైదానంలో అతని వాగ్వాదం మ్యాచ్ వాతావరణాన్ని మరింత హీటెక్కించింది. ఈ సమయంలో, ఇద్దరి మధ్య కొంత వాగ్వాదం జరిగింది. అయితే, త్వరగానే గొడవ సద్దుమణిగింది. ఈ మ్యాచ్‌లో దిగ్వేష్ రతి చాలా ఖరీదైనవాడిగా నిరూపితమయ్యాడు. అతను కేవలం 2 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంకిత్ కుమార్‌తో పాటు, క్రిష్ యాదవ్ కూడా వెస్ట్ ఢిల్లీ తరపున అద్భుతంగా రాణించాడు. వికెట్ కీపర్ బ్యాట్స్ మాన్ క్రిష్ 42 బంతుల్లో 67 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ లో అతను 9 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. ఈ విధంగా, అంకిత్‌తో కలిసి, క్రిష్ మొదటి వికెట్‌కు 158 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్ గురించి మాట్లాడితే, సౌత్ ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. సౌత్ ఢిల్లీ తరపున కున్వర్ బిధురి, కెప్టెన్ ఆయుష్ బదోని ఆకట్టుకున్నారు. మిగతా ప్లేయర్లు ఆకట్టుకోలేకపోయారు. ఈ కారణంగానే ఆ జట్టు 200 పరుగుల కంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. దీని కారణంగా స్టార్లతో నిండిన సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్ జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.






## రాజస్థాన్ రాయల్స్‌తో సంజూ శాంసన్ తెగదెంపులు

ఐపీఎల్ 2025 ముగిసినప్పటి నుంచి సంజూ శాంసన్ పేరు చర్చనీయాంశంగా మారింది. అతడు 2015 నుంచి రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ ప్లేయర్.. వచ్చే సీజన్‌లో కొత్త జెర్సీలో కనిపించనున్నాడి ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అతడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి చేరతాడని వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని సంజూ శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు క్రిక్‌బజ్ నివేదించింది. దీంతో అతడికి, రాజస్థాన్‌కు మధ్య తీవ్రమైన విభేధాలు తలెత్తినట్లు స్పష్టమవుతోంది.ఐపీఎల్ 2025 సందర్భంగా రాజస్థాన్ రాయల్స్, సంజూ శాంసన్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి వచ్చిన తర్వాత 2015లో సంజూ.. రాజస్థాన్ రాయల్స్‌లో చేరాడు. అప్పటి నుంచి ఇదే జట్టులో కొనసాగుతున్నాడు. టీనేజ్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చిన అతడు.. కెప్టెన్ అయ్యాడు. కానీ గత సీజన్‌లో మేనేజ్‌మంట్ తీరుపట్ల అతడు హర్ట్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఓపెనింగ్ ప్లేస్ విషయంలోనూ వివాదాలు తలెత్తినట్లు సమాచారం. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైశ్వాల్‌లు ఓపెనర్‌లుగా సెట్ కావడంతో సంజూ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. ఇదే అతడు ఆర్ట్ అయ్యేందుకు కారణమా అంటే స్పష్టత లేదు. ఇక హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో సైతం అతడికి పొసగడం లేదని సమాచారం.కొన్ని రోజులుగా సంజూ శాంసన్.. సీఎస్కే మధ్య చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంజూ ఫ్యామిలీ అయితే ఏకంగా వచ్చే సీజన్‌లో అతడు రాజస్థాన్ రాయల్స్‌తో ఆడబోడని చెప్పేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తనను రిలీజ్ చేయలని అతడు రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు తెలుస్తోంది. అయితే ఐపీఎల్ 2025 వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్ రూ.18 కోట్లకు సంజూను రిటైన్ చేసుకుంది. 2027 సీజన్ వరకు ఈ ఒప్పందం కొనసాగుతోంది. ఒకవేళ అగ్రిమెంట్ బ్రేక్ చేయాలంటే ఫ్రాంఛైజీ అంగీకారం తప్పనిసరి. సంజూనే జట్టును వీడాలని భావిస్తున్నందున.. ప్రస్తుతం ఉన్న అవకాశాలపై ఆ ఫ్రాంఛైజీ దృష్టిసారించింది! ఇందులో భాగంగా సీఎస్కే సహా పలు ఇతర ఫ్రాంఛైజీలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అయితే కేవలం వన్ వే ట్రేడ్ ద్వారా సంజూను ఇచ్చేందుకు రాజస్థాన్ ఆసక్తి చూపించడం లేదట. బదులుగా ఆటగాడిని రీప్లేస్ చేయాలని చూస్తోందట. అందుకే డీల్ ఆలస్యం అవుతోందని సమాచారం. మరి సంజూ విషయంలో రాజస్థాన్ రాయల్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తేలాల్సి ఉంది.

# భారత్‌కు బుమ్రా ఎన్నో గొప్ప విజయాలను అందించాడు

### బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై ట్రోలింగ్ : హర్షా భోగ్లే

వరల్డ్ నెంబర్ వన్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. ముఖ్యంగా అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు రెస్ట్ తీసుకోవడంపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి తోడు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో భారత్ రెండు ఓడిపోయింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. బుమ్రా రెస్ట్ తీసుకున్న రెండు టెస్టుల్లోనూ టీమిండియా విజయం సాధించింది.ఇదే విషయమై సోషల్ మీడియాలో కొందరు బుమ్రాని టార్గెట్ చేస్తూ వచ్చారు. దాంతో కామెంటేటర్ హర్షా భోగ్లే నెటిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ పేసర్లలో బుమ్రా ఒకడని, ఇలాంటి విమర్శలు అన్నీ దాటుకుని వచ్చాడని హర్షా గుర్తు చేశాడు. అలాంటి ఆటగాడిని ట్రోల్ చేయడం అంటే అజ్ఞానమే అంటూ గట్టిగా వాయించేశాడు. అభినందించకపోయినా ఇలా చేయడం కరెక్ట్ కాదన్నాడు."నిజంగా? బుమ్రాని ట్రోల్ చేస్తున్నావా? నువ్వు వాళ్లల్లో ఒకడివి కాకపోతే మంచిదే. అయితే వాళ్లలో ఒకడివే అయితే.. బుమ్రా అవడానికి ఎంత కష్టాన్ని, త్యాగాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందో నీకు ఎలాంటి అవగాహన లేదని చెప్పొచ్చు. ఇంకా.. అతను ఎంత గొప్ప మ్యాచ్ విన్నరో నీకు అర్థం కానట్టే. అతను భారతదేశానికి అత్యుత్తమ విజయాలు అందించిన బౌలర్లలో ఒకడు. నిజానికి మిగతా బౌలర్ల కన్నా దాదాపు ఎక్కువ ఓవర్లే వేశాడు" అంటూ ఎక్స్ వేదికగా హర్షా భోగ్లే పోస్ట్ చేశాడు.హర్షా భోగ్లే పోస్ట్ కింద ఓ నెటిజన్ రిప్లయ్ ఇచ్చాడు. మేమేమీ ట్రోల్ చేయడం లేదు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ గురించి మాత్రమే ప్రశ్నిస్తున్నాము. అది కూడా తప్పనే అంటారా? అని ప్రశ్నించాడు. దానికి హర్షా రిప్లయ్ ఇస్తూ.. 'కాదు, అది మంచిదే. అయితే గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే.. ప్రతీ శరీరం వేరుగా ఉంటుంది. అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం చూపలేము కదా' అని రిప్లయ్ ఇచ్చాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లలో ఐదు ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు వేసిన బుమ్రా 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ - ఇండియా సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ 23 వికెట్లతో టాప్ బౌలర్‌గా నిలవగా.. జోష్ టంగ్ 19 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బెన్ స్టోక్స్ 17 వికెట్లు పడగొట్టగా, ఆ తర్వాత బుమ్రా 14 వికెట్లతో నిలిచాడు.






## గుత్తా జ్వాలపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు

భారత మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ గుత్తా జ్వాలపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురుస్తోంది. శభాష్.. గుత్తా జ్వాల అంటూ నెటిజన్లు ఆమె చేసిన పనిని కొనియాడుతున్నారు. కొందరు మహిళలు తమ అందం, పొంకం సడలిపోతుందనే భ్రమతో పిల్లలను కనేందుకే అయిష్టత చూపుతున్న ఈ కాలంలో గుత్తా జ్వాల తనకు ఎక్కువగా ఉన్న 6.7 లీటర్ల పాలను దానం చేసింది. నీలోఫర్‌కు అనుబంధంగా పనిచేసే ఓ మిల్క్ బ్యాంకు ద్వారా ఆమె ఈ దానం చేసింది. నీలోఫర్ పిల్లల ఆసుపత్రికి వచ్చే శిశువులకు ఈ చనుబాలను సదరు బ్యాంకు అందిస్తోంది. అందం పోతుందని సరోగసి ద్వారా పిల్లలను కంటూ ఆయాల చేత పెంచుతున్న సెలబ్రిటీలు ఉన్న ఈ రోజుల్లో గుత్తా జ్వాలా ఎలాంటి సంకోచాలు మనసులోకి రానివ్వకుండా తన సంతానానికి సరిపోగా మిగిలే పాలను లీటర్ల కొద్దీ దానం చేయడం గొప్ప విషయమని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఎంతో మంది సెలబ్రిటీలకు ఆమె స్ఫూర్తిదాయకమని కొనియాడుతున్నారు. ఆమె చేసిన పని చనుబాల దానంపై ఉన్న అపోహల్ని కూడా దూరం చేస్తోందని మెచ్చుకుంటున్నారు. నవజాత శిశువులకు చనుబాలు చాలా ముఖ్యమని, గుత్తా జ్వాల తరహాలో మిగతా సెలబ్రిటీలు కూడా ముందుకు వచ్చి మహిళలందరికి అవగాహన కల్పించాలని కోరుతున్నారు. తమిళ హీరో విష్ణు విశాల్‌ను గుత్తా జ్వాలా ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ ఏప్రిల్‌లో వారికి పాప పుట్టింది. విష్ణు విశాల్ సోదరి సంగీత్ వేడుకలో తొలిసారి జ్వాల గుత్తాను కలిశాడు. అప్పుడు వీరి మధ్య చిగురించిన స్నేహం ఆ తరవాత ప్రేమగా మారింది. జ్వాల గుత్తా ఫుల్ ఫామ్‌లో ఉన్న సమయంలోనే సహచర ఆటగాడు చేతన్ ఆనంద్‌తో ప్రేమలో పడ్డారు. చాలా కాలం పాటు ప్రేమాయణం సాగించిన తర్వాత వీళ్లిద్దరూ 2005లో వివాహం చేసుకున్నారు. ఆరేళ్ల వైవాహిక జీవితం తర్వాత 2011లో విడిపోయారు. ఇక అప్పటి నుంచి ఆమె ఒంటరిగానే జీవనం సాగిస్తున్నారు. మరోవైపు కాస్ట్యూమ్ డిజైనర్ రజనీ నటరాజ్‌తో 2011లో విష్ణు విశాల్ పెళ్లి జరిగింది. కొన్ని కారణాల వల్ల 2018లో వీరు విడాకులు తీసుకున్నారు. వారికి ఆర్యన్ అనే నాలుగేళ్ల కుమారుడున్నాడు.

## టీమిండియాకు అదృష్టంగా మారిన ధృవ్ జురెల్

యువ జట్టుతో ఇంగ్లాండ్‌లో పర్యటించిన టీమిండియా సిరీస్‌ను గెలవలేకపోయింది. కానీ వారి స్వంత గడ్డపై 2 మ్యాచ్‌ల్లో ఇంగ్లీష్ జట్టును ఓడించగలిగింది. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత జట్టు ఇంగ్లాండ్‌పై అద్భుతమైన ప్రదర్శన చేసింది. సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో ఓ ప్లేయర్‌కు ఆడే అవకాశం లభించడం టీమిండియా అదృష్టమని మరోసారి నిరూపితమైంది. టీమిండియా యొక్క ఆ అదృష్ట ఆటగాడి పేరు ధృవ్ జురెల్. తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో టీమిండియాలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్న ధృవ్, టీమ్‌కే అదృష్టవంతుడిగా మారుతున్నాడు. జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఆశ్చర్యకరంగా.. భారత్ ఈ మ్యాచ్‌లన్నింటినీ గెలుచుకుంది. అంటే, ధ్రువ్ జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇంకా ఒక్క ఓటమి కూడా చవిచూడలేదు. నిజానికి.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లను గెలిచిన రికార్డు వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ ఆల్డిన్ బాప్టిస్ట్ పేరు మీద ఉంది. బాప్టిస్ట్ తన టెస్ట్ కెరీర్‌లో వరుసగా 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే అన్నింటిలో టీమ్ గెలిపొందింది. అతను తన కెరీర్ చివరి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ యువ వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్‌మన్ 2024లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ కెరీర్‌లో అరంగేట్రం చేశాడు. మొదటి టెస్ట్‌లోనే అతను తన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. జురెల్ ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో 36.42 సగటుతో 255 పరుగులు చేశాడు. ఇందులో 1 హాఫ్ సెంచరీ కూడా ఉంది. అదే సమయంలో వికెట్ కీపర్‌గా అతను 9 క్యాచ్‌లు, 2 స్టంపింగ్‌లు ఉన్నాయి.



# సడెన్ గా షుగర్ లెవల్స్ పెరిగితే ఇలా చెయ్యండి!!



ప్రస్తుత సమాజంలో డయాబెటిస్ అతిపెద్ద సమస్య. దీర్ఘకాలిక సమస్య అయిన డయాబెటిస్ తో ప్రస్తుతం చాలామంది బాధపడుతున్నారు. ఇక డయాబెటిస్ బారిన పడినవారు నిర్లక్ష్యంగా ఉంటే అది వారి ప్రాణాలు మీదికే వస్తుంది. కొంతమందికి సడన్ గా డయాబెటిస్ పెరుగుతూ ఉంటుంది. అటువంటి సమయంలో ఏం చేయాలి? ఏం చేస్తే మనం డయాబెటిస్ ను కంట్రోల్ చేయవచ్చు? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. షుగర్ లెవెల్స్ 370 దాటిందంటే ప్రాణాల మీదకు వచ్చినట్టే షుగర్ లెవెల్స్ విపరీతంగా పెరిగితే అది శరీరంలోని ఆర్గాన్స్ మీద ప్రభావం చూపిస్తుంది. శరీరంలోని కాలేయం, మూత్రపిండాలు, గుండె, మెదడు, నరాలు దెబ్బతింటాయి. సడన్ గా గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. షుగర్ లెవెల్స్ 370 దాటిందంటే ప్రాణాల మీదకు వచ్చినట్టే భావించాలి. ఇక అటువంటి సమయంలో షుగర్ లెవల్స్ తగ్గించడానికి టెన్షన్ పడకుండా కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిది. షుగర్ లెవల్స్ బాగా పెరిగినప్పుడు ఇలా చెయ్యండి చాలా సందర్భాలలో విపరీతమైన పని ఒత్తిడి కారణంగా షుగర్ లెవెల్స్ పెరిగితే దానిని నేచురల్ గా తగ్గించుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఆహారపు అలవాట్లను మార్చుకోవడం మాత్రమే కాకుండా, వ్యాయామం, యోగ వంటివి చేయాలి. సమయానికి మందులు వేసుకోవాలి.షుగర్ లెవల్స్ బాగా పెరిగినప్పుడు ఎక్కువగా నీళ్లు తాగాలి. బాడీ హైడ్రేట్ అయితే చాలా వరకు షుగర్ కంట్రోల్ లోకి వస్తుంది. షుగర్ లెవల్స్ పెరిగితే ఈ మార్పులు చెయ్యాల్సిందే నీళ్లు ఎక్కువ తాగడం వల్ల ఎక్కువ యూరిన్ పాస్ చేయాల్సి వస్తుంది. అప్పుడు శరీరంలో అధికంగా ఉన్న గ్లూకోజ్ బయటకు పోతుంది . విపరీతంగా షుగర్ లెవెల్స్ ఉంటే ఆందోళన చెందితే షుగర్ లెవెల్స్ మరింత పెరుగుతాయి. కనుక ఆందోళన చెందకుండా ఉండాలి. షుగర్ లెవెల్స్ విపరీతంగా ఉంటే తినే ఆహారం విషయంలో మార్పు చేసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ తీసుకోకుండా చూసుకోవాలి. షుగర్ లెవెల్స్ కంట్రోల్ కాకపోతే కచ్చితంగా ఇలా చెయ్యాలి అంతేకాదు మందులు వేసుకుంటున్నా షుగర్ లెవెల్స్ కంట్రోల్ కాకపోతే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. అప్పుడు వైద్యులు మందులలో మార్పులు చేసి షుగర్ కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేస్తారు.

# విశ్వజి



## ఈసీజీ చూసి గుండె ఆరోగ్యంగా ఉందని నమ్ముతున్నారా? అలెర్ట్!

మీ గుండె ఆరోగ్యంగా ఉందా? మీ గుండె ఆరోగ్యంపై ఈసీజీ తీసుకుని గుండె ఆరోగ్యంగా ఉందని భ్రమ పడుతున్నారా? గుండె ఆరోగ్యం కోసం తీసే ఈసీజీ దాని స్థితిని కచ్చితంగా చెబుతుంది అని మీరు అనుకుంటున్నారా? అయితే మీరు ఈ వార్త చదవాల్సిందే. ఈసీజీతో గుండె ఆరోగ్యం తెలుస్తుందా? కేవలం ఈసీజీ తీయించుకుంటే గుండె ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా చెప్పలేము. అందుకే గుండె ఆరోగ్యం గురించి తెలుసుకోవాలనుకుంటే ఈసీజీ మీదనే డిపెండ్ కాకూడదని వైద్యులు చెబుతున్నారు. ఈసీజీ తో పాటు మరో రెండు పరీక్షలు చేయించుకుంటేనే గుండె ఆరోగ్యం పైన పూర్తి అవగాహన వస్తుందని చెబుతున్నారు. ఈసీజీ లో ఫలితాలు సాధారణంగా ఉన్నప్పటికీ గుండె అసలు స్థితిని అది పూర్తి స్థాయిలో చూపించదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గుండె పరిస్థితిని తెలుసుకోవాలంటే ఈ టెస్ట్ లు ముఖ్యం గుండె ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి మనం తీసుకునే ఈసీజీ కేవలం 20 నుంచి 30% మాత్రమే మన గుండె ఆరోగ్యానికి తెలియజేస్తుందని, పూర్తి స్థాయిలో అది మన గుండె ఆరోగ్యం గురించి, గుండె పరిస్థితిని కచ్చితంగా తెలుసుకోవాలంటే టిఎంటి, ఎకో కార్డియోగ్రఫీ వంటి ముఖ్యమైన పరీక్షలు ఉన్నాయని, అవి చేయించుకుంటే గుండె ఆరోగ్య పరిస్థితి తెలుస్తుందని అంటున్నారు. ఈసీజీలో ఏమైనా మార్పులు కనిపించినా అది ప్రమాద సంకేతం టిఎంటి అంటే ట్రెడ్మిల్ టెస్ట్, ట్రెడ్మిల్ మీద రోగి నడుస్తున్నప్పుడు, లేదా పరిగెడుతున్న దాని వేగం వాళ్ళు పెంచుతూ ఉంటే గుండె పనితీరు ఏ విధంగా ఉంది అనేది అంచనా వేస్తూ ఈసీజీ రికార్డ్ చేస్తారు. ఈ పరీక్షలో చాతినొప్పి వచ్చినా, ఈసీజీలో ఏమైనా మార్పులు కనిపించినా అది ప్రమాద సంకేతం అని వైద్యులు చెబుతున్నారు. ఎకో కార్డియోగ్రఫీ అల్ట్రాసౌండ్ ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి మరొక ముఖ్యమైన పరీక్ష ఎకో కార్డియోగ్రఫీ, ఎకో కార్డియోగ్రామ్. ఇది ఒక రకమైన అల్ట్రాసౌండ్ ద్వారా చేసే పరీక్ష. దీని ద్వారా గుండె కదలికలు ఈజీగా తెలుస్తాయి. ఈ పరీక్షలో గుండె యొక్క లోపలి భాగాలను, అది పనిచేసే విధానాన్ని రియల్ టైం లో చూడడం జరుగుతుంది. ఇది మన గుండె యొక్క పనితీరును కొలిచి చెబుతుంది. ఈసీజీని నమ్ముకుని గుండె ఆరోగ్యంపై భ్రమ పడొద్దు గుండె వాల్వ్ ల పరిస్థితి గదుల పరిమాణం వాటి మధ్య ఏమైనా సంబంధం ఉందా అంటే అనేక విషయాలను తెలియజేస్తుంది. ఇక ఈ పరీక్ష ద్వారా మన గుండె ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చు. ఒక్క ఈసీజీని నమ్ముకొని గుండె ఆరోగ్యంగా ఉందని భ్రమ పడవద్దు అని వైద్యులు చెబుతున్నారు.

## రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు..

# మీ గుండెకు డోకా లేదు!



పిస్తా పప్పులు.. చూడటానికి చిన్నగా, ముట్టుకుంటే గట్టిగా ఉన్నా, వీటిలో బోలెడన్ని పోషకాలు దాగున్నాయి. ఇవి రుచిగా ఉండటమే కాదు, మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు పిస్తాలో ఉన్నాయి రోజూ గుప్పెడు పిస్తాపప్పులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. పోషకాల గని: పిస్తా పప్పుల్లో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కండరాల నిర్మాణానికి, శరీర ఎదుగుదలకు ప్రోటీన్ చాలా అవసరం. పిస్తా పప్పుల్లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి ఫైబర్ సహాయపడుతుంది. ఈ పప్పులో ఇవి దండిగా ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడే మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పిస్తాలో ఉంటాయి. విటమిన్ బి6, థయామిన్, విటమిన్ ఇ వంటి విటమిన్లు పిస్తాలో లభిస్తాయి. ఇవి శరీరంలోని వివిధ అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాపర్ వంటి ఖనిజాలు పిస్తాలో ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హానిని తగ్గించే యాంటీఆక్సిడెంట్లు పిస్తాలో పుష్కలంగా ఉంటాయి. గుండెకు మేలు: పిస్తా పప్పులు గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పిస్తా పప్పుల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. పిస్తాలోని యాంటీఆక్సిడెంట్లు కూడా మధుమేహం వల్ల కలిగే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.బరువు తగ్గడానికి సహాయం: పిస్తా పప్పుల్లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలిగి, ఎక్కువసేపు ఆకలి వేయకుండా చేస్తాయి. తద్వారా తక్కువ కేలరీలు తీసుకోవడానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. పిస్తా పప్పుల్లో ల్యూటిన్, జియాక్సంతిన్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కంటిశుక్లం, వయసు సంబంధిత మచ్చల క్షీణత వంటి కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి . పిస్తాలోని విటమిన్ ఇ, ఫోలేట్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. "వృద్ధాప్యం త్వరగా రాకుండా ఈ ఆహారాలు తినండి!" చర్మ సౌందర్యం: పిస్తా పప్పుల్లోని విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మంపై ముడతలు, మచ్చలను తగ్గించి, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. పిస్తా పప్పుల్లోని యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పిస్తా పప్పులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వీటిని మితంగా తీసుకోవడం మంచిది. ఎందుకంటే వీటిలో కేలరీలు కూడా ఎక్కువే ఉంటాయి. రోజుకు గుప్పెడు (సుమారు 30 గ్రాములు) పిస్తా పప్పులు తింటే సరిపోతుంది.

# మార్కెట్

## ఉద్యోగులకు టీసీఎస్ తీపి కబురు..

### 80 శాతం ఉద్యోగుల వేతనాలు పెంపు

పెద్ద ఎత్తున ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించి షాకిచ్చిన భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇప్పుడు తీపి కబురు చెప్పింది. దాదాపు 80 శాతం ఉద్యోగుల వేతనాలను పెంచుతున్నట్లు తెలిపింది. టీసీఎస్ తాజా నిర్ణయంతో జూనియర్, మధ్య స్థాయి (సీ3ఏ గ్రేడ్ వరకు) ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. సెప్టెంబర్ 1 నుంచి వేతన పెంపులను అమలు చేయనున్నట్టు ఉద్యోగులకు పంపిన ఈ మెయిల్‌లో టీసీఎస్ సీహెచ్‌ఆర్‌వో మిలింద్ లక్కడ్ తెలిపారు. కాగా, ఇటీవలే టీసీఎస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. లేఆఫ్స్ ప్రకటన వేళ కంపెనీ జీతాల పెంపు నిర్ణయం ఉద్యోగులకు ఊరటనిచ్చే అంశమనే చెప్పాలి.




## బ్యాంకుల్లో గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?..

# ఒక్కసారి ఆలోచించండి!



హైదరాబాద్ : మీకు గోల్డ్ లోన్ కావాలా? వెంటనే కావాలా? కుదువబెట్టిన బంగారం తక్కువ వడ్డీకి మరో చోట పెట్టాలనుకుంటున్నారా? వంటి ప్రకటనలు ఆకట్టుకుంటాయి. ప్రజల ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్లు (%+శీశ్రీస రాళ్మీఅ%) ఒక ఆకర్షణీయ ఎంపికగా కనిపిస్తాయి. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) తాజాగా జారీ చేసిన నూతన నిబంధనలు గోల్డ్ లోన్ తీసుకునే వారికి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. అవి ప్రజల పాలిట పిడుగులా మారాయి. గోల్డ్ లోన్ల చెల్లింపు కాలం, వడ్డీ రేట్లు, ఇతర షరతులు కఠినతరంగా మారాయి. ఒక్కో బ్యాంకులో ఈ నిబంధనలు వేర్వేరుగా అమలవుతున్నాయి. కానీ, రుణగ్రహీతలు ఇకపై జాగ్రత్తగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. వైద్య చికిత్స కోసం, పిల్లల చదువుల కోసం, వ్యాపారం నిమిత్తం, వ్యవసాయ అవసరాల కోసం తీసుకొనే రైతులు, మహిళలు, యువత ఇకపై జాగ్రతగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తీసుకున్న అప్పు మొత్తం వడ్డీసహా ఏడాదిలోగా చెల్లించాలంటే యాడికెళ్లి తేవాలని బాధపడవద్దు. ముందే ఆర్థిక పరిస్థితులను అంచనా వేసుకొని గోల్డ్‌లోను కోసం ముందుకెళ్లాల్సి ఉన్నది. ఎందుకంటే.. ఆర్బీఐ 2025 డ్రాఫ్ట్ మార్గదర్శకాలు గోల్డ్ లోన్లపై కఠిన నియంత్రణలను తీసుకొచ్చింది. గతంలో గోల్డ్ లోన్ తీసుకుంటే ఏడాదికి ఏడాది రెన్యూవల్ చేసుకొనే సౌలభ్యం ఉండేది. కానీ, ఇప్పుడు దానికి తొలగించారు. 12 నెలలు గరిష్ఠ పరిమితి విధించారు. 12 నెలలు దాటితే కచ్చితంగా రుణంతోపాటు వడ్డీ మొత్తం చెల్లించాల్సిందే. మళ్లీ రుణంగా కూడా అదే రోజు ఇవ్వరు. రుణం చెల్లించిన తర్వాత మరుసటి రోజు తిరిగి ఆ బంగారం ద్వారా రుణం నిబంధన పెట్టారు. నిబంధనల్లో కీలక అంశాలు లోన్-టు-వాల్యూ (%యు౧%) నిష్పత్తి ప్రకారం బంగారం విలువలో 75 శాతం వరకు మాత్రమే రుణం పొందవచ్చు. రుణ మొత్తాన్ని వడ్డీతోసహా గరిష్ఠంగా 12 నెలల్లోగా చెల్లించాలి. ఈఎంఐ ఆధారిత రుణాలకు 36 నెలలు వరకు గడువు ఉన్నది. రుణం పునరుద్ధరించాలంటే కూడా కొన్ని షరతులు విధించింది. రుణం స్టాండర్డ్ స్థితిలో ఉండాలి. మొత్తం వడ్డీ చెల్లించబడి, కొత్త క్రెడిట్ అంచనా ఉండాలి. బంగారం విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియలో పూర్తి పారదర్శకత తప్పనిసరిగా ఉండాలి. రుణ చెల్లింపు విఫలమైతే, బంగారం వేలం వేస్తారు. ఈ మేరకు రుణగ్రహీతకు సమాచారం ఇస్తారు. ఈ నిబంధనలు రుణగ్రహీతల రక్షణ, పారదర్శకతను పెంచడానికి ఉద్దేశించినవైనప్పటికీ, చెల్లింపు కాలం తగ్గడం, కఠిన షరతులు ప్రజలకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెట్టే ప్రమాదం ఉన్నది. ఒక్కో బ్యాంకు ఒక్కో వడ్డీ గోల్డ్ లోన్ల వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు కూడా బ్యాంకును బట్టి మారుతున్నాయి. కొన్ని బ్యాంకులు 88 శాతం వడ్డీ వేస్తే, మరికొన్ని కొంత ఎక్కువగా, మరికొన్ని తక్కువ వడ్డీలు విధిస్తున్నాయి. ప్రాసెసింగ్ ఫీజు విషయంలో కూడా వివిధ టారీఫ్‌లను కొనసాగిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు 3 లక్షల వరకు ప్రాసెసింగ్ ఫీజు విధించకపోగా, మరికొన్ని బ్యాంకులు విధిస్తున్నాయి.

# చేనేతలకు పెద్దపీట వేసిన చంద్రబాబు

## హామీ మేరకు మరమగ్గాలకు ఉచిత విద్యుత్

### మంగళగిరి సభలో మంత్రి సవిత



మంగళగిరి,ఆగస్ట్7 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతలకు పెద్దపీట వేయటంతో 2014-2019 కాలంలో చేనేతలకు స్వర్ణయుగంగా గడించిందని మంత్రి సవిత అన్నారు. నందమూరి తారక రామారావు నుంచే చేనేతలను తెలుగు దేశం పార్టీ అక్కున చేర్చుకుందన్నారు. కానీ 2019-2024 మధ్యలో గత ప్రభుత్వం చేనేతల సంక్షేమానని పట్టించుకోకుండా రోడ్డున పడవేయటంతో చాలా సమస్యలు ఎదుర్కొన్నారని, చాలా మంది అత్మహత్యలు చేసుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఎర్పడిన వెంటనే చేనేతలను అక్కున చేర్చుకున్నారన్నారు. చేనేతల కుటుంబాలు ఎంతో కష్ట జీవులని, నూలు పోగులకు వస్త్రాలుగా తయారు చేసి మనుషుల మానాన్ని కాపాడుతున్నారన్నారని వారికి అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ నిరంతరం సూచనలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతలకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు-, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు- ఉచిత విద్యుత్ ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ.15,000 వరకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ.30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు. చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాల కోసం ప్రతి నెల ఎగ్జిబిషన్లు, కార్పోరేట్ సంస్థలతో ఎంవోయులు ఏర్పాటు-చేస్తున్నామని, నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు, చేనేత క్లస్టర్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల ద్వారాను చేనేత కుటుంబాలు లబ్ధి పొందుతున్నా యన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం రోజు కేవలం ఒక వృత్తి ని మాత్రమే కాదు- మన సంస్కృతిని, మన సంప్రదాయాన్ని, గౌరవించుకుంటున్నామన్నారు. నూలు పోగు ద్వారా మనిషి ఆత్మ గౌరవాన్ని పెంచి, శతాబ్దాలుగా మనిషికి నాగరికత ను నేర్పిన మన నేతన్నలను గౌరవనిచ్చుకునే గొప్ప అవకాశం ఇది అన్నారు . 1905 లో స్వతంత్ర ఉద్యమం లో భాగంగా జరిగిన స్వదేశీ ఉద్యమం జ్ఞాపకార్థంగా మనం ఇవాళ జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటు-న్నామన్నారు. చేనేత వృత్తి మన పూర్వీకుల నుండి మనకు లభించిన గొప్ప వారసత్వ సంపద అని ముఖ్యంగా గుంటూరు జిల్లాలో మొత్తం 3200 చేనేత కార్మికులు ఉన్నారని, ఇందులో 2460 మంది మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. మన మంగళగిరిలో తయారయ్యే చీరలు, జరీ చీరలు, బెడ్ షీట్ లు, ధోతిలు, లుంగీ లు వంటి ఎన్నో వస్త్రాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, మంగళగిరి చీరలకు జీఐ ట్యాగ్ కూడా లభించిందని, ఇది మన నేతన్నలకు దేశం ఇచ్చిన గౌరవం అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం 2023 లో ఓన్ డిస్ట్రిక్ ఓన్ ప్రోడక్ట్ కింద ప్రత్యేక పురస్కారం కూడా లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ4 - జీరో ప్రావర్టీ కార్యక్రమం లో భాగంగా మంగళగిరి నియోజకవర్గం లో దాదాపు 1330 చేనేత బంగారు కుటు-ంబాలు గా దత్తత తీసుకోవటం జరిగిందన్నారు. వారికి విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఉపాధి అవకాశాలు అందించటానికి మార్గదర్శులు ముందుకొచ్చారని, ఈ కార్యక్రమం కేవలం పేదరిక నిర్మూలనకు మాత్రమే కాకుండా ప్రతి మనిషి, ముఖ్యంగా మన నేతన్నలు ఆత్మ గౌరవం తో, ఆత్మ నిర్భరతతో జీవించేందుకు ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. మన ముఖ్యమంత్రి గారి నాయకత్వం లో అందరి సహకారంతో చేనేత పరిశ్రమను ఇంకా బలోపేతం చెయ్యాలని, ప్రతి నేతన్న కుటుంబం బంగారు కుటుంబంలా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. జాతీయ చేనేత దినోత్సవానికి మంగళగిరికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ఉన్నత విద్య, ఐటీ- మరియు ఆర్టీజీఎస్ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత, చేనేత మరియు జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, గుంటూరు రేంజీ డీఐజీ సర్వశ్రేష్టి త్రిఫాఠి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసనమండలి సభ్యులు పంచుమూర్తి అనురాధ, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, చేనేత మరియు జౌళి శాఖ సలహాదారు సుచిత్ర ఎల్లా ,రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం ఛైర్మన్ నందనం అబద్ధయ్య స్వాగతం పలికారు. వీవర్ శాల వద్ద ఏర్పాటు- చేసిన చేనేత స్టాల్స్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించి, వీవర్ శాలలో చేనేత కార్మికులతో ముఖాముఖి గా సమావేశం అయ్యారు.

## కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

### చేనేత కళాకారులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు

### డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్



అమరావతి,ఆగస్ట్7 : చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

## పేదలకు మెరుగైన వైద్యం

### వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం

### చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి

నూజివీడు,ఆగస్ట్7 : పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

### సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ

హైదరాబాద్,ఆగస్ట్7 : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ-భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

### నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

న్యూఢిల్లీ : రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి.

## రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

### గవర్నర్ నజీబ్‌ను కలిసిన వైకాపా నేతలు

### కడప జిల్లా ఘటనలు వివరించామన్న బొత్స

విజయవాడ,ఆగస్ట్7 : కడప జిల్లాలో రెండు జడ్పీటీ-సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు- సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం.. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుందన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని విషయాలు విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు-ంది.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేయటం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. ఇలా చేస్తే వైసీపీ చేతులు ముడుచుకుని కూర్చుంటుంది అనుకుంటు-న్నారా..? వాళ్లవైపు నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదంటే కూటమి వాళ్లు చేసినట్లు- ఒప్పుకున్నట్లే కదా..? అని నిలదీశారు.. జడ్పీటీ-సీ ఎన్నికలు బాయ్ కాట్ చేసే పనైతే నామినేషన్లు ఎందుకు వేస్తాం..? ఏం జరిగిందని అందరూ చూసారు.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పనులు తగదు.. లాస్ట్ ఎన్నికల్లో ఈవీఎంలు మేనేజ్ చేసుకుని గెలిచారు కదా..? ఇప్పుడు ఎన్నికల్లో నిజాయితీగా గెలవాలని సవాల్ చేశారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ..

## చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

### ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పన ఆర్థిక సాయం

### ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ధి

### చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు

మంగళగిరి,ఆగస్ట్7 : రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ధి చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెడన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు-గా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారని అన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు- చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టు-కున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి. ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం. ఇప్పటికే 2 వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు- జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' ముఖ్యమంత్ర వివరించారు. చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు- చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. టీ-డీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు.

## ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

### తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం

అమరావతి,ఆగస్ట్7 : తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు-తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు-లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

## రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో భద్రతా చర్యలు

### బాలకార్మికులు లేకుండా పర్యవేక్షణ

### అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ఏలూరు,ఆగస్ట్7 : రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో ఎటువంటి బాల కార్మికులు పనిచేయకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లాలోని ఆక్వాకల్చర్ యూనిట్స్ కి సంబంధించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ- సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రీ ప్రాసెసింగ్,ప్రాసెసింగ్ యూనిట్ లో కార్మిక శాఖ సంక్షేమానికి సంబంధించి, మత్స్యకార సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ, పరిశ్రమ శాఖ, ఎంపెడ్ శాఖలకు సంబంధించిన చట్టాల అమలు ఏ విధముగా జరుగుచున్నాయో పరిశీలించవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ లో బాల కార్మికులు లేకుండా చూడాలని అదేవిధంగా మహిళా కార్మికుల పనికి సంబంధించి సంక్షేమ నిబంధనల అమలు చట్టప్రకారం జరగాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర వలస కార్మికుల పిల్లలు బడి బయట ఉన్నట్లు- గుర్తించినట్లయితే వారిని పాఠశాలలో నమోదు చేయించి తగిన విద్యా వసతులు కల్పించాలని డిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆక్వా రైతులకు చేపల మరియు రొయ్యల సాగులో నిషేధిత యాంటీ- బయోటిక్స్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు- చేయాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉప కార్మిక కమిషనర్, కమిటీ- నోడల్ అధికారి పి. శ్రీనివాస్, సంయుక్త కార్మిక కమిషనర్ ఏ.రాణి జిల్లా మత్స్యశాఖ అధికారి బి.నరసయ్య జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు , కాలుష్య నియంత్రణ అధికారి వెంకటేశ్వరరావు మరియు కర్మాగారాలు, ఎంపెడ్ శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు హాజరయ్యారు.



# విడాకుల ర్యూమర్స్‌ను తోసిపుచ్చిన సంగీత

సీనియర్ నటి సంగీత, ఆమె భర్త, సింగర్ క్రిష్ విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో ఇటీవల వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ వార్తలపై నటి సంగీత స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపింది. ఈ సందర్భంగా తన భర్త క్రిష్‌తో కలిసి దిగిన ఒక ఫొటోను సోషల్ మీడియా వేదిక పంచుకుంది. గతంలో సంగీత తన ఇన్‌స్టాగ్రామ్ బయోలో సంగీత క్రిష్ అని ఉన్న పేరును సంగీతగా మార్చడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు– పుకార్లు మొదలయ్యాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ మేము బాగానే ఉన్నట్లు– సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. సినిమాల విషయానికి వస్తే.. ఆచర్య, మసూద, వారసుడు తదితర చిత్రాలతో ఇటీ–వల ప్రేక్షకులను అలరించింది ఈ భామ.



# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్

## నటించాలనుకునే యువతకు ఛాన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ– సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళి పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గొనేవారు పాత్ర కోసం తమ జుట్టు– కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు– పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.






# అర్జున్ చక్రవర్తి నుంచి మేఘం వర్షించదా పాట

టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టు–కున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టు–కునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు– హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ–డిజైన్ స్కేల్ టిల్ట్ స్టూడియోస్, విఎఫ్ఎక్స్ మ్యాడ్‌హౌస్ విఎఫ్ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

# శ్రీలీలతో నిర్మాతలకు భరోసా

హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్ శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు– జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ–. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ–టె–న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ–గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు– హీరోయిన్‌గా, ఇటు– ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు– క్లాసీ లుక్, ఇటు– మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎ÷–లాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.



# మణిరత్నం మరో లవ్‌స్టోరీ

## యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ

ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీ– రుక్మిణి వసంత్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com